పోరాటంలో కలిసొస్తాం

- కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలో ప్రజా సంఘాల నాయకులు

సందేశం అందిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/కార్పొరేషన్

కుల వివక్ష, దళితులపై దాడులకు వ్యతిరేకంగా కెవిపిఎస్ చేపట్టే భవిష్యత్ ఉద్యమాల్లో కలిసొస్తామని పలువురు ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. కర్నూలులోని కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ వేదికపై మంగళవారం పలువురు నాయకులు సౌహార్ధ సందేశాలు ఇచ్చారు. ప్రయివేటీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తోందని, ఆ విధానాలను అడ్డుకోవాలని తెలంగాణ కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ పిలుపునిచ్చారు. కెవిపిఎస్ పోరాటాల్లో పాల్గొంటామని ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కుల వివక్ష నిర్మూలన, దేశ రక్షణ కోసం పోరాటం సాగించాల్సిన అవసరం ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న చెప్పారు. కెవిపిఎస్‌తో కలిసి ఐక్య పోరాటాలు చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కెవిపిఎస్, సిఐటియు రెండు సంఘాలూ కలిసి పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్ చెప్పారు. కెవిపిఎస్ పోరాటాల్లో కలిసి వస్తామని ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం : మైత్రి హాస్పిటల్ సహకారంతో టి.షడక్ కుమారుడు డాక్టర్ వినోద్ ఆధ్వర్యంలో మహాసభ ప్రాంగణం బయట ప్రథమ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులకు బిపి, షుగర్‌లకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. డాక్టర్ వినోద్‌తో పాటు సిబ్బంది మంజుల, మధు, సుష్మ పాల్గొని వైద్య సేవలు అందించారు.

వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ వినోద్, వైద్యులు

అలరించి.. ఆలోచింపజేసి...

ప్రజానాట్యమండలి కళాకారులు, చిన్నారులు తమ ఆటపాటల ద్వారా అలరించి, ఆలోచింపజేశారు. కెవిపిఎస్ నాలుగో రాష్ట్ర మహాసభ సందర్భంగా గత ఐదు రోజులుగా 30 మంది విద్యార్థులు శిక్షణ తీసుకొని రెండు రోజుల పాటు తమ నృత్య గేయాల ద్వారా, పాటల ద్వారా దళితులపై జరుగుతున్న వివక్ష రూపాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శనలు ఇచ్చారు. ఇందిరా గాంధీనగర్, ముజఫర్ నగర్‌కు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. బతుకన్న, నోమేశ్వరి, లోకేష్ శిక్షణ ఇచ్చారు. ప్రజానాట్యమండలి కళాకారులు సింగర్లుగా నాగ సుంకన్న, ఈ.రాజు, బసవరాజు, లోకేష్, బజారి ఆది నుంచి అంతం వరకు కెవిపిఎస్ మహాసభ విజయవంతానికి కృషి చేశారు. వారితో పాటు డప్పు సుబ్బరాయుడు, కీప్యాడ్ శ్రీనివాస్, తబలా నాగేంద్ర వాయిద్యాలు వాయిస్తూ అందరినీ వీనుల విందు చేశారు.

నృత్యం చేస్తున్న కళాకారులు

'ప్రయివేట్' బోధనకు సిద్ధం...

- బైజూస్ పాఠ్యాంశాలతో ప్రభుత్వ బడిలో బోధన - కర్నూలు జిల్లాకు 4,500 ట్యాబ్‌లు
- రూ.4.50 కోట్లకు పైగా నిధులు ఖర్చు - ప్రయివేటీకరణ దిశగా పాఠశాల విద్య : యుటిఎఫ్
- బైజూస్ పాఠాలు బోధించరాదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయివేట్ బోధనకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇప్పటికే బైజూస్ ప్రయివేట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అందుకనుగుణంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఈ సంస్థ తయారు చేసిన పాఠ్యాంశాలను బోధించనున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ ప్రయివేటీకరణ మయమవుతుందని విద్యావేత్తలు మండిపడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ (విషయం)తో బోధన చేయించాలని ఒప్పందం చేసుకుంది. బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ మెటీరియల్‌ను, ప్రత్యేకంగా ట్యాబ్‌లను విద్యార్థులకు అందించనున్నారు. ఈ ట్యాబ్‌లను తయారు చేసేందుకు శ్యామ్సంగ్ సంస్థకు అప్పగించారు. జిల్లాలో మొదటి విడతగా 4500 ట్యాబ్‌లను అందించారు. ఒక్కో మండలానికి 180 చొప్పున ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.4.50 కోట్ల నిధులను ఖర్చు చేసింది. ఈ ట్యాబ్‌లో బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ మెటీరియల్ ఉంటుంది. దీని ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బైజూస్ అనేది ఒక ప్రయివేట్ ట్యుటోరియల్ సంస్థ. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. జాతీయ అంశాలను మాత్రమే ఈ సంస్థ ద్వారా బోధన చేస్తారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా బోధన అంశాలను ఈ సంస్థ బోధించే మెటీరియల్‌లో ఉండదు. అలాంటి సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం పలు విమర్శలకు తావిస్తోంది. డిజిటల్ విద్యను అందించాలనే నెపంతో ప్రభుత్వం భాగస్వామ్యంతో నిర్వహించాల్సింది పోయి ఏకంగా ప్రయివేట్ సంస్థకు అప్పగించడం పట్ల విద్యావేత్తలు మండిపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రయివేటీకరించేందుకు ఇది తొలి అడుగు అని పేర్కొంటున్నారు. భవిష్యత్తులో మొత్తం విద్యావ్యవస్థను ప్రయివేట్‌కు గుంపగుత్తగా అప్పగించే విధంగా ప్రభుత్వ తీరు ఉందని మండిపడుతున్నారు.

కర్నూలు జిల్లాకు చేరిన బైజూస్ సంస్థ ట్యాబ్‌లు

విద్యా ప్రయివేటీకరణ దిశగా అడుగులు

- ఎస్.ఎం.జయరాజు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రయివేటీకరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకొని పాఠాలు బోధించడం సరైనది కాదు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకే మరింత లోతుగా శిక్షణ ఇవ్వాలి. డిజిటల్ విద్యాబోధనను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలి.

బైజూస్ సంస్థ పాఠాలు బోధించరాదు

- అబ్దుల్లా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

బైజూస్ సంస్థ తయారు చేసిన పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించరాదు. ఈ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను ప్రయివేటీకరిస్తే ఆందోళనలు చేపడతాం.

గర్భిణులకు సలహాలు, సూచనలివ్వాలి

- కలెక్టర్ కోటేశ్వరరావు - వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో హై రిస్క్ ఉన్న గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని ప్రసవం వరకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో 30 వేల మంది గర్భిణులకు గాను 5,112 మంది అధిక ప్రమాదంలో ఉన్నారని తెలిపారు. వీరి ఆరోగ్య పరిస్థితిని ప్రసవం వరకు పర్యవేక్షించాలని ఆదేశించారు. టిబి కేసులకు సంబంధించి 36,395 మందికి పరీక్షలు చేయగా 4,676 మందికి పాజిటివ్ వచ్చిందని జిల్లా టిబి నియంత్రణ అధికారి భాస్కర్ తెలిపారు. టిబి కేసులను తగ్గించాలని, పాజిటివ్ వచ్చిన వారికి సంబంధించి, కాంటాక్ట్ ట్రేసింగ్ చేసి వారికి స్క్రీనింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డెంగీ, మలేరియా నియంత్రణకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రామ గిడ్డయ్య, ఐసిడిఎస్ పీడీ కెఎల్ఆర్‌కె.కుమారి, జిల్లా టిబి నియంత్రణ అధికారి భాస్కర్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ రఘు, వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

నండూరి స్ఫూర్తితో ఉద్యమాలు

- లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటాలు - సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

నండూరి ప్రసాదరావు స్ఫూర్తితో లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ తెలిపారు. మంగళవారం నండూరి ప్రసాదరావు వర్ధంతి సందర్భంగా సూర్యనారాయణ భవన్‌లో సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన సభ నిర్వహించారు. ముందుగా నండూరి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయ్ మాట్లాడారు. కార్మిక సంఘాల స్థాపనలో నండూరి ప్రసాదరావు ప్రముఖ పాత్ర వహించారని తెలిపారు. కర్నూలు నగరంలో పేపర్ మిల్లు, కార్బైడ్ ఫ్యాక్టరీ, బిర్లా కంపెనీ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని చెప్పారు. పివి.నరసింహారావు నూతన ఆర్థిక విధానాలు అమలు జరిపే సమయంలో కార్మిక సంఘాలను కూడగట్టి వ్యతిరేకించారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను తీసుకుని రావడం వల్ల కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటాలు చేస్తామని, నండూరి ప్రసాదరావు ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయిబాబా, అధ్యక్షులు ఆర్.నరసింహులు, నాయకులు కె.సుధాకరప్ప, కె.ప్రభాకర్, శేషాద్రి, వెంకట్రాముడు, జె.శ్రీనివాసులు, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు రమిజాబీ, వెంకటస్వామి పాల్గొన్నారు. **కర్నూలు (కార్పొరేషన్)** నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా నండూరి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నండూరి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

తూకాల్లో మోసాలను సహించం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

తూకాల్లో వినియోగదారులను మోసగిస్తే సహించే ప్రసక్తే లేదని కర్నూలు లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ పివిఎం. పరమేశ్వర కుమార్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని సి.క్యాంపు రైతు బజార్లో లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ జివి.సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా పరమేశ్వర కుమార్ మాట్లాడుతూ విక్రయదారుల సరకులపై తయారీదారుని చిరునామా, గరిష్ట అమ్మకపు ధరలు ముద్రించని కారణంగా 6 కేసులు నమోదు చేసి రూ. 10,000 జరిమానా విధించి వసూలు చేశామన్నారు. ఎవరైనా ముద్ర లేని ఖాటాలను వాడినా, తక్కువ తూకం ఇచ్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు సిపిఎం కట్టుబడి ఉంది

సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు జిల్లాలో హైకోర్టు ఏర్పాటుపై సిపిఎం మౌనంగా ఉందని, ఆ పార్టీ నాయకుడు ఏమీ మాట్లాడడం లేదని మంగళవారం సాక్షి దినపత్రికలో ప్రచురించడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సాక్షి పత్రిక కేవలం ప్రభుత్వ వాదనను సమర్ధించుకోవడానికి ఇలాంటి వ్యాఖ్యానాలు రాయడం విచారకరమని సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభల్లోనే కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని తీర్మానించిందన్నారు. రాష్ట్ర బందుల సందర్భంగా ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో కూడా సిపిఎం చాలా స్పష్టంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని అనేక సందర్భాల్లో తెలియజేసిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏంటో సుప్రీంకోర్టు లో ప్రభుత్వం తరపున వాదించే న్యాయవాది ఏం చెప్పాడో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేస్తామని జిల్లా ప్రజలకు చెబుతుందని , సుప్రీంకోర్టులో తాము కోర్టు మార్చడం లేదని అమరావతిలోనే ఉంటుందని మరో మాట చెప్పడాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే హైకోర్టు అదనపు గదులు అమరావతిలో నిర్మించడానికి నిధులు ఎందుకు మంజూరు చేసిందో ప్రజలకు తెలియజేయాలన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో జనరంజక పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : వైసిపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ అన్నారు. మంగళవారం కర్నూలు మండలం తులసాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్ధి పొందిన సంక్షేమ పథకాల బుక్ లెట్స్‌ను లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. పలువురు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపిపి వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపిపి నెహెమ్యా, సొసైటీ చైర్మన్ అమర్‌నాథ్ రెడ్డి, శేషారెడ్డి , మాజీ మండల ఉపాధ్యక్షుడు వాసు పాల్గొన్నారు.

అక్రమార్కులకు సిరులు కురిపిస్తోన్న ఎర్రమట్టి

మామూళ్ల మత్తులో అధికారగణం

ప్రజాశక్తి- సి బెళగల్ : మండలంలోనీ కొండల్లో గుట్టల్లో అక్రమార్కులకు ఎర్రమట్టి అక్రమ రవాణా సిరులు కురిపిస్తోంది. గత నెల క్రితం వరకు రాత్రి వేళలో మాత్రమే మట్టిని తరలించుకోవడం పరిపాటిగా మారింది. అటు పోలీసులకూ, ఇటు రెవిన్యూ అధికారులకూ ఏమాత్రం పట్టకపోవడంతో పట్టపగలే దోచుకెళ్లడం అలవాటుగా మార్చుకున్నారు. ఇదే వారంలో సోమవారం వడ్డే రాజు జెసిబిని పెట్టగా, బోయ మద్దిలేటివి ట్రాక్టర్లు పెట్టుకొని సొమ్ములు చేసుకొన్నారు. ఇదే తంతు మంగళవారం పునరావృతమైనా అధికారులు నోరు మెదపడం లేదు. అక్రమార్కులేమో ప్రభుత్వ పనులకంటూ బుకాస్తున్నారు కనీసం నాయకులు కూడా దృష్టిని సారించకపోవడం విడ్డురంగా ఉంది. ఇక్కడే అధికారగణంకు నాయకులకు,చివరికి కార్యకర్తలకు కూడా భారీ స్థాయిలో మామూళ్ల అందుతున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఫలితంగా ప్రభుత్వ, పంచాయతీల ఆదాయానికి భారీ గండికొడుతున్నారు. ఇది ఈ ప్రభుత్వంలోని నిర్లక్ష్య వైఖరి అని చర్చించుకోవడం విమర్శగా మారింది. ఉన్నతాధికారులకు తెలిసినా పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఎర్రమట్టి అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. లేదంటే అధికారులు కూడా ఇందులో కుమ్మ క్కు అయ్యారన్న విమర్శలకు మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.

పతకాలు సాధించిన విద్యార్థులలో నారాయణ స్కూలు ఎజిఎం రమేష్, తదితరులు

తైక్వాండో విజేతలకు మెడల్స్ ప్రదానం

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్ : నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ పిజి కళాశాలలో ఈ నెల 25, 26, 27వ తేదిల్లో జరిగిన 2వ రాష్ట్ర స్థాయి ఓపెన్ తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన నారాయణ ఒలంపియాడ్స్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం కర్నూలు నగరంలోని స్థానిక బుధవార పేట నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ఎజిఎం రమేష్ కుమార్ మెడల్స్, బెల్టులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎజిఎం రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 25, 26, 27వ తేదిల్లో నంద్యాలలో జరిగిన 2వ రాష్ట్ర ఓపెన్ తైక్వాండో పోటీల్లో కర్నూలు నగరానికి చెందిన క్రీడాకారులు పతకాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్, తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్ , తల్లిదండ్రుల సహకారంతో క్రీడాకారులు పోటీల్లో ప్రతిభ చాటి మెడల్స్, బెల్టులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ, అంతర్జాయ స్థాయిలలో మరిన్ని పతకాలు సాధించాలని ఎజిఎం ఆకాంక్షించారు. విజేతలను ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసులు రెడ్డి అభినందించారు. ఎఒ రాంబాబు, ఎడి కెవికె.చైతన్య, తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసాంఘిక శక్తులపై ఉక్కు'పిడి'కిలి

ఒకేసారి 8 మందిపై పిడియాక్టు - సంఘవ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు - ఎస్‌పి సిద్ధార్థ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా ఎస్‌పి అసాంఘిక శక్తులపై ఒకేసారి 8 మంది పై పీడియాక్ట్ నమోదు తో ఉక్కిపెడికిలిని బిగించారు. ఈ తరహాలో కేసు నమోదు కావడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమంగా నిలిచింది. అసాంఘిక శక్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా ఈ ఘటన ప్రభావితం చేస్తుందనడంలో ఎలాంటి సందేహము లేదు. ప్రజా శాంతికి భంగం కలిగించి చట్ట వ్యతిరేకంగా వ్యవహరించే ఎనిమిది మందిపై పిడి యాక్టుల నమోదు గురించి జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ మంగళవారం ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. రౌడీయిజం, గుండా, రాబరీ, డెకాయిటీ (దోపిడి), ల్యాండ్ గ్రాబర్ గా, బూట్ లెగ్గర్ గా , దాడులు, హత్యలు, హత్యాయత్నాలు, బెదిరింపు చర్యలు, దౌర్జన్యాలు, అక్రమ మద్యం, నాటుసారా అక్రమ రవాణా చేస్తూ అలవాటు పడ్డ నేరస్థులుగా మారి క్రిమినల్ నేరాలు చేస్తున్న మొత్తం 8 మంది పై పిడి యాక్టులు నమోదు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించామని ఎస్‌పి వెల్లడించారు. పిడి యాక్ట్ నమోదైన వారిలో ఆదోని వాల్మీకి నగర్ బాబాజీ పేటకు చెందిన బోయ నాగరాజు ఇతని పై మొత్తం 14 క్రిమినల్ కేసులు ఉన్నాయి. క్రిష్ణగిరి మండలం, తొగర్చేడు గ్రామ నివాసి బోయ కోతుల రామనాయుడు పై మొత్తం 6 కేసులు ఉన్నాయి. కర్నూలు నగరం కల్లూరు మండలం షరీఫ్ నగర్ కు చెందిన వడ్డె రామాంజనేయులు ఎ అంజి పై మొత్తం 10 కేసులు ఉన్నాయి. కర్నూలు టౌన్ నీలకంటేశ్వర స్వామి గుడి దగ్గర ఉన్న ఎరుకలి పోలేంటి సత్యం పై మొత్తం 14 కేసులు ఉన్నాయి. కర్నూలు వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన గుర్రాల క్రాంతి కుమార్ పై మొత్తం 15 కేసులు ఉన్నాయి. కర్నూలు పట్టణం, షరీన్ నగర్ కు చెందిన పటాన్ ఇమ్రాన్ ఖాన్ పై17 కేసులు ఉన్నాయి. వెల్దుర్తి మండలం చెరుకులపాడు భీసన్నగారి రామాంజనేయులు ఓర్వకల్లు మండలం హుసేనాపురంలో ఉంటున్నాడు. చెరుకులపాడు నారాయణ రెడ్డి హత్య కేసులో మొదటి ముద్దాయి. ఇతని పై 5 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఎమ్మిగనూరు తిలక్‌నగర్ ఎరుకల జగన్నాథ నాగన్న ఏ కుంటి నాగన్నపై 13 క్రిమినల్ కేసులు ఉన్నాయి. వారిపై కర్నూలు జిల్లా కలెక్టర్‌కు ఎస్పీ ప్రతిపాదనలు పంపగా జిల్లా కలెక్టర్ ఈ 8 మంది పై పిడి యాక్టు కు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 8 మందిని మంగళవారం కర్నూలు పోలీసులు అదుపులోకి తీసుకుని వీరిని కడప సెంట్రల్ జైలుకు తరలించారని జిల్లా ఎస్‌పి తెలిపారు. ఏడాది గతంలో ఆరుగురు, ప్రస్తుతం ఎనిమిది మంది మొత్తం 14 మంది పై పిడి యాక్టులు నమోదు చేసి కడప సెంట్రల్ జైలు కి తరలించామని తెలిపారు.

హక్కులు అడిగితే అక్రమ అరెస్టులా..?

- యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు సురేష్ కుమార్
- యుటిఎఫ్ నాయకుల ముందస్తు అరెస్టు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడిగితే అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ ఆర్థిక పరమైన అంశాలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం చలో విజయవాడకు యుటిఎఫ్ పిలుపునిచ్చింది. చలో విజయవాడకు వెళ్తున్న యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్‌ను మంగళవారం రాత్రి కర్నూలులో మూడో పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. జిల్లా అధ్యక్షులు జె.ఎలప్పను కూడా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బంధించారు. అలాగే జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారు. పోలీసుల అక్రమ అరెస్టులను రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప, జయరాజు, సహాధ్యక్షులు రవికుమార్, ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్ ఖండించారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న డిఎ అరియర్స్, ఉద్యోగ విరమణ చెందిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. జిపిఎఫ్ లోన్లు కూడా మంజూరు చేయడం లేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తే పోలీసులు ముందుగా అనుమతి ఇచ్చి తర్వాత అనుమతి లేదంటూ నిరాకరించడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను నిర్బంధించేందుకు ఇలాంటి చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. చేతనైతే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అర్హత లేని వారి పేర్లు తొలగించండి

- యుటిఎఫ్, ఎస్‌టియు నాయకులు

ప్రజాశక్తి - ఆదోని రూరల్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అర్హత లేని వారిని పరిశీలించి జాబితా నుంచి తొలగించాలని యుటిఎఫ్, ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని ఎన్నికల అధికారి లక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌టియు, యుటిఎఫ్ నాయకులు సి.నాగరాజు, జి.శ్రీనివాసులు, సునీల్, లోక్య నాయక్, నరసింహులు, వీరచంద్ర యాదవ్, సుంకన్న, రామాంజి మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు నిరంతరాయంగా ఆరేళ్లు పని చేసి ఉండాలన్నారు. పిఎఫ్ ఖాతా ఉండాలని, ప్రతినెలా బ్యాంకు ఖాతా ద్వారా జీతం తీసుకోవాలని తెలిపారు. ఆదోని మండలంలో 478 మంది ఉపాధ్యాయ జాబితాను విడుదల చేస్తే అందులో 70 మంది ప్రయివేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పేర్లు ఉన్నాయని చెప్పారు. తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. యుటిఎఫ్, ఎస్‌టియు శాఖ కార్యవర్గపు సభ్యులు గోపాల్, మహాదేవప్ప, నరసయ్య, మల్లయ్య, రామ్మోహన్ రెడ్డి, జి.శ్రీనివాసులు, పవన్, మనోహర్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే భుజానికి శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి ఎడమ భుజానికి శస్త్ర చికిత్స జరిగింది. గతనెల 18న ఆయన ప్రమాదవశాత్తు కిందపడ్డారు. ఎడమ భుజం ఎముక బెణికింది. 40 రోజులుగా ఎమ్మెల్యే చేతినొప్పితో బాధపడుతూ ఉన్నారు. నొప్పి భరించలేక హైదరాబాదులోని యశోద ఆస్పత్రిలో శస్త్ర చికిత్స కోసం చేరగా గత రాత్రి వైద్యులు ఆపరేషన్ చేశారు. మూడు రోజులపాటు పూర్తి స్థాయిలో విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు వైసిపి నాయకులు మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యేకు ఆపరేషన్ చేసిన సమయంలో ఆయన సతీమణి శైలజా రెడ్డి, తనయుడు మనోజ్ కుమార్ రెడ్డి, కుమార్తె గౌతమి రెడ్డి, బామ్మర్ది మురళీ రెడ్డి, ప్రధాన అనుచరుడు ఎర్రి స్వామి ఉన్నారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకొని సురక్షితంగా ఆదోనికి తిరిగి రావాలని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చికిత్స చేయించుకున్న ఎమ్మెల్యే

8, 9, 10న వ్యకాస రాష్ట్ర మహాసభలు

- గోడపత్రికలు విడుదల

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8, 9, 10న జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో వ్యకాస నాయయకులు గోడపత్రికలను విడుదల చేశారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు కె.లింగన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగనాథ్, రామాంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అయ్యన్న, కర్ణ, కార్యకర్తలు నరసప్ప, లోక రెడ్డి, మునిస్వామి పాల్గొన్నారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి - హాలహర్వి

విద్యతోనే మూఢ నమ్మకాలు దూరం

- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - కౌతాళం

సమాజంలో మూఢనమ్మకాలు రూపుమాపాలంటే విద్య ఒక్కటే మార్గమని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని కామవరం గ్రామంలో పౌరుల హక్కు పరిరక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి పౌరుడూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు తమ హక్కులపై అవగాహనతో పాటు ఎస్సీ, ఎస్టీ చట్టాలను కూడా తెలుసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో పోటీ పడాలన్నారు. మూఢ నమ్మకాలు రూపుమాపడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గర్భిణులు పోషకాహారం తీసుకొని వైద్యులు సూచించిన సలహాలు పాటించి ఆరోగ్యకరంగా ఉండాలని తెలిపారు. ప్రతినెలా రక్తపరీక్షలు చేయించుకుని రక్తహీనతను అధిగమించాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు గర్భిణులకు మంచి సేవలు అందించి ప్రభుత్వాస్పత్రిలో కాన్పులు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించి జగనన్న కాలనీల్లో గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, సర్పంచి వసంత్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

- సబ్ కలెక్టర్‌కు వినతి

కౌతాళంలోని వైఎస్ఆర్ నగర్‌లో కమ్యూనిటీ హాలుకు కేటాయించిన ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని, ఈ స్థలాలను కాపాడాలని జనసేన మండల నాయకులు రామాంజనేయులు కోరారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... వైఎస్ఆర్ నగర్‌లోని సర్వే నెంబర్ 249బి 3ఎలో 285 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని తెలిపారు. ఇందులో కేటాయించిన కమ్యూనిటీ హాలు, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి అక్కడ ఉన్న ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఇక్కడ కేటాయించిన స్థలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి ఆ స్థలాన్ని కాపాడాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

ఇలా ఉంటే విష పురుగులు రావా..?

- ముళ్లకంపలతో నిండిన భవత కార్యాలయం

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి ఎంఆర్‌సి భవనం వెనుక ఉన్న వికలాంగ పిల్లలకు సంబంధించిన భవిత కార్యాలయం ముళ్లకంపతో చుట్టూ నిండుకుని ఉంది. ఇలా ఉంటే విషపురుగులో కార్యాలయంలోకి వెళితే పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వికలాంగులకు సంబంధించిన కార్యాలయంలో రోజూ పిల్లలు ఉంటారు. కార్యాలయం చుట్టూ చెట్లు అల్లుకు పోయి నీళ్ల ట్యాంకు ద్వారా కూడా విష పురుగులు వచ్చే ప్రమాదం ఉందని ఆ వీధిలో ఉన్న ప్రజలు తెలుపుతున్నారు. వికలాంగ పిల్లలను దృష్టిలో పెట్టుకొని వెంటనే భవిత కార్యాలయం చుట్టూ ఉన్న ముళ్లకంపను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ముళ్లకంపతో నిండి ఉన్న భవిత కార్యాలయం

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులే కార్మికులు

- పాఠశాలను శుభ్రం చేసిన విద్యార్థులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పాండవగల్ ప్రాథమిక పాఠశాలలో స్వీపర్ లేకపోవడంతో విద్యార్థులే పాఠశాలను శుభ్రం చేసుకోవాల్సి పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ అధ్వానంగా తయారయిందని, నాడు-నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలను మారుస్తున్నప్పటికీ, స్వీపర్లకు సరైన జీతాలు అందక మధ్యలో వదిలిపెట్టి వెళ్లి పోతున్నారని గ్రామస్తులు తెలిపారు. విద్యాశాఖాధికారుల ప్రేక్షక పాత్ర నిరుపేద విద్యార్థుల పాలిట శాపంగా మారిందని పేర్కొంటున్నారు. విద్యా బుద్ధులు నేర్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన గురువులు విద్యార్థులతో పారిశుధ్య పనులు చేయించడం విస్మయానికి గురిచేస్తోంది. ఒక వైపు ఉపాధ్యాయుల కొరతతో బోధన అంతంత మాత్రం కాగా, మరోవైపు వసతుల లేమి, పారిశుధ్య పనులు కూడా సమస్యగా తయారయ్యాయి. దీనిపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై వివరణ కోరగా పొంతనలేని సమాధానం ఇచ్చారు.

పాఠశాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

జగన్‌కు పాలించే అర్హత లేదు...

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

మాజీ మంత్రి వివేకా హత్య కేసు ప్రధాన నిందితుడు అవినాష్ రెడ్డిని కాపాడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని, అవినాష్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసు విచారణను తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి జగన్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. హంతకుల పక్షాన జగన్ ఉన్నారని వివేకా కూతురు సునీతతో పాటు సొంత చెల్లి షర్మిల కూడా ప్రకటించారని తెలిపారు. సాక్ష్యాలు ధ్వంసం చేశారని సుప్రీం కోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలు, తాడేపల్లి ప్యాలెస్ ప్రమేయాన్ని బహిర్గతం చేసినట్లయిందని చెప్పారు. జగన్‌మోహన్ రెడ్డి బ్యాచ్ పథకం ప్రకారమే 'గొడ్డలిపోటు'ను 'గుండెపోటు'గా మార్చారని సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో తేటతెల్లమైందన్నారు. జగన్‌మోన్ రెడ్డి సొంత తల్లి, చెల్లికే ప్రాథమిక హక్కులు లేనప్పుడు ఇక సామాన్యులకెలా ఉంటాయనేది సుప్రీంకోర్టు చెప్పకనే చెప్పిందని తెలిపారు. పరిటాల రవి హత్య కేసు నిందితులను పథకం ప్రకారం చంపినట్లే వివేకా హత్య కేసు సాక్షులను మట్టుపెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు తుడిచే శ్రీరాములు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకులు వడ్డేమాన్ గోపాల్, మురళీ, ఆదోని మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు, ఎమ్.డి.హుస్సేన్, విజయ్ కుమార్, గోవిందయ్య, పూల బషీర్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమ్మ

సమావేశానికి హాజరు కావాలి

- టిడిపి చిప్పగిరి కన్వీనర్ లాయర్ షేక్షావలీ

ప్రజాశక్తి - చిప్పగిరి

హాలహర్వి మండలం శ్రీక్షేత్ర గుడి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర బుధవారం జరిగే టిడిపి విస్తృతస్థాయి సమావేశానికి చిప్పగిరి మండల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హాజరు కావాలని చిప్పగిరి టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఎపిజెఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - నందవరం

నందవరం ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో ఎపిజెఎఫ్ మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎపిజెఎఫ్ (ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం) ఎమ్మిగనూరు శాశ్వత అధ్యక్షులు కెఎమ్‌డి.ఫరూక్, జిల్లా ఉపాధ్యక్షులు రఘునాథ్, గౌరవాధ్యక్షులు గిబ్సన్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జర్నలిస్టులపై జరుగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలను సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమస్యలపై పోరాటం చేయడం ఎపిజెఎఫ్ ధ్యేయమన్నారు. అనంతరం నందవరం మండల అధ్యక్షులుగా కనకవీడు రాజు, ఉపాధ్యక్షులుగా మాసిపోగు ఈరన్న, కార్యదర్శిగా నాగేష్, కోశాధికారిగా రంగన్న, ట్రెజరర్‌గా మన్మథ రాజు, సలహాదారుగా ముగతి పార్థు, సభ్యులుగా ఎర్రన్న, ఇమ్రాన్, రుక్మన్, హనుమంతు, కలీల్, గౌరవాధ్యక్షులుగా ఎం.నరసప్పను ఎన్నుకున్నారు. యూనియన్ నాయకులు, సీనియర్ జర్నలిస్టు రామన్న, మన తెలుగు టివి రహిమాన్, రాజేష్ బాబు, జిలాన్, శంకర్, రాజు, వెంకటేష్, వీరేష్, నూర్, అబ్దుల్లా, విజయ్ జిలాన్ బాష పాల్గొన్నారు.

ఆర్‌బికెలలో సేవలందించాలి

- ఎఒ మల్లేష్ కుమార్

రసీదులను అందజేస్తున్న ఎఒ

ప్రజాశక్తి - సిబెళగల్

ఆర్‌బికెలలో సేవలను సక్రమంగా నిర్వహించాలని ఎఒ మల్లేష్ కుమార్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని ఈర్లదిన్నె, సింగవరం గ్రామాల్లో ఆర్‌బికెలను తనిఖీ చేసి, ఈ-పంట నమోదు రసీదులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని పేర్కొన్నారు.

విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎంపిపి

విద్యార్థులతో కలిసి ఎంపిపి భోజనం

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ పట్టణంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో పత్తికొండ ఎంపిపి నారాయణ దాసు, వైస్ ఎంపిపి బలరాంలు మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎంపిపి నారాయణ దాసు విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని తెలిపారు. ఎంఇఒ మస్తాన్‌వలీ, హోసూర్ ఎంపిటిసి నెట్టికల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూడూరు ఎస్ఐగా నరేంద్ర

ప్రజాశక్తి - గూడూరు

గూడూరు పోలీసు స్టేషన్ ఎస్ఐగా కె.నరేంద్ర మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్నూలు మూడో పట్టణ పోలీసు స్టేషన్ నుంచి ఇక్కడకొచ్చి బాధ్యతలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఇక్కడ పని చేస్తున్న వెంకట్ నారాయణరెడ్డి అనారోగ్య కారణాల వల్ల మెడికల్ లీవ్ పెట్టడంతో ఎస్పీ ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. కోడుమూరు తాలూకా సిఐ శ్రీధర్ ఉన్నారు.

చర్చల పేరుతో బెదిరింపులు తగవు

ప్రజాశక్తి - ఆదోని

చర్చల పేరుతో ఎనర్జీ సెక్రటరీలను వేధించడం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఈరన్న తెలిపారు. ఆదోని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో చర్చలు జరిగాయని మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడారు. విద్యుత్ రంగంలో పని చేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ లైన్‌మెన్ గ్రేడ్-2 సమస్యలను పరిష్కరించాలని జెసి గతవారంలో వినతిపత్రం అందజేశామని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ ఆదోని డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టామన్నారు. కార్మిక సమస్యలపై చర్చించకుండా ఎపి ఎస్‌పిడిసిఎల్ (విద్యుత్ శాఖ) విజిలెన్స్ అధికారులైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ), సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు కానిస్టేబుళ్లతో బెదిరిస్తున్నారని తెలిపారు. విద్యుత్ శాఖలో ఎనర్జీ అసిస్టెంట్/జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్-2లు జిల్లావ్యాప్తంగా 33 మంది విధి నిర్వహణలో మృతి చెందారని తెలిపారు. ఆదోని డివిజన్‌లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఈ విషయాలపై ఆదోని సబ్ కలెక్టర్‌కు విన్నవించగా, ఆదోని డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళీబాబు చర్చలకు పిలిచారన్నారు. చర్చలకు వచ్చిన ప్రతి ఒక్కరినీ విజిలెన్స్ అధికారులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఈ పద్ధతి మంచిది కాదని తెలిపారు. తక్షణమే ఎనర్జీ అసిస్టెంట్/జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్-2లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బెదిరింపులు, కక్ష సాధింపులతో సమస్యలు పెరుగుతావే తప్ప పరిష్కారం కావని అధికారులు గ్రహించకపోవడం బాధాకరమన్నారు.

కార్యాలయం వద్ద ఉన్న ఉద్యోగులు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో అనర్హులను తొలగించాలి

- డిప్యూటీ తహశీల్దార్‌కు ఎస్‌టియు వినతి

ప్రజాశక్తి - ఆస్పరి

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకున్న అనర్హులను గుర్తించి తక్షణమే తొలగించాలని ఎస్‌టియు జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో ఎస్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. డిప్యూటీ తహశీల్దార్ రమణ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో 12 మంది ఉపాధ్యాయ ఓటరు నమోదు జాబితాను విడుదల చేస్తే అందులో ఏడుగురు ప్రయివేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పేర్లు ఉన్నాయని, తక్షణమే పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జాబితాలో అర్హత లేని వారి పేర్లను చేర్చారని, విచారణ జరిపి తొలగించాలని కోరారు. ఎస్‌టియు నాయకులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శాస్త్రి, విశ్వనాథ్, జ్యోతిమూర్తి, లక్ష్మీపతి, రామానుజులు రెడ్డి, అల్తాఫ్ అహ్మద్, మురళీకృష్ణ, తిమ్మప్ప, నాగేశ్వరరావు, ఉరుకుంద, రంగవలీ పాల్గొన్నారు.

కస్తూరిబాలో సమస్యలు పరిష్కరించాలి

- టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చిలుకలడోన గ్రామ సమీపంలో ఉన్న కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బిటి.రామచంద్ర నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన 'సంక్షేమ హాస్టళ్ల పోరుబాట'లో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహాల్లో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులు నీటి వసతులు సరిగ్గా లేవని, కలుషిత నీరు తాగుతూ అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. హాస్టల్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె కూడా లేదని, వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మహేష్, శివ, రాముడు, వీరన్న, వీరేష్, చిన్న పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

మాంత్రికిలో వైభవంగా కార్తీక ఉత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని మాంత్రికి గ్రామంలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా రెండురోజుల నుంచి దేవాలయాన్ని వివిధ రకాల పూలతో, విద్యుద్దీపాలతో అలంకరించారు. శ్రీఈశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆకుపూజ, పలు పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని అన్ని దేవాలయాల్లో ఆకుపూజ, నంది కోలు సేవ, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ చివర కొండల్లో వెలసిన శ్రీసుంకులమ్మ అవ్వకు కుంభోత్సవాలు నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు కొండపైకి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ

పట్టుబడిన కర్ణాటక మద్యం ధ్వంసం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

వివిధ కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యాన్ని సెబ్ జాయింట్ డైరెక్టర్ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి రోడ్డులో రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేశారు. ఎమ్మిగనూరు సెబ్ స్టేషన్‌లో 160 కేసుల్లో 44,783 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం విలువ రూ.1,62,500 ఉంటుందని సెబ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయ రామానాయుడు తెలిపారు. ఎస్ఐ సోమశేఖర్ రావు, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, రబ్బాని, నరసింహారెడ్డి, అశ్వర్థారెడ్డి పాల్గొన్నారు.

మద్యాన్ని ధ్వంసం చేస్తున్న సెబ్ అధికారులు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎపియుడబ్ల్యుజె

ప్రజాశక్తి - మంత్రాలయం

అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎపియుడబ్ల్యుజె జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, ఉపాధ్యక్షులు చాంద్ బాషా తెలిపారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎపియుడబ్ల్యుజె మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా రానోజీ రావు, అధ్యక్షులుగా మాధవరం భీమరాయుడు, ఉపాధ్యక్షులుగా ఎనుమల ఈరన్న, కంతం నరసింహులు, బూదూరు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సూగూరు శ్రీధర్, సహాయ కార్యదర్శులుగా మాధవరం మహబూబ్ బాషా, వడ్డే వెంకట రాజు, కల్లుదేవకుంట శివ రాముడు, కోశాధికారిగా మహ్మద్ రఫీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామస్వామి, కార్యవర్గ సభ్యులుగా ఎర్రకోట పరశురామ్, మాధవరం జయరాజు, సూర్య నారాయణ చార్యులు, హుస్సేని, సాగర్, సాబువలీ, రాఘవేంద్ర గౌడ్, గోవిందు, ధనంజయ, దివాకర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులను పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు.

మాట్లాడుతున్న నాయకులు

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: ADONI.
E.P.130/2021 in O.S.325/2019

Between:
T. Saikumar. ...Decree-holder.
.VS.
Kuruva Ragappa. ...Judgement-debtor

SALE

Whereas the Decree-holder in the above E.P. has brought the E.P. schedule property for sale and the above E.P. is posted to 13-12-2022 for sale of the E.P. schedule property. The intending bidders may come and participate in bid in the auction, which will be held on 13-12-2022 between 10.30 a.m. to 5 P.m. before the hon'ble court.

Schedule

House property situated within R.D. of Kurnool, S.R.D. of Adoni, within the municipal limits of Adoni, Sri Saibaba nagar, bearing new Door no.21/195/2, house facing towards northern side with the following particulars:
Ward no.21 Door no.195/2

Boundaries:
East - house of K. Thayanna
West- house gifted to K. Ramanji bearing H.no.21/195/4/1
North - public road
South - houses of Challappa, Dabba Nagappa

Measurements:-
East to West - 10 ft. or 3.04 mts.
North to South - 30 ft. or 9.14 mts.
Total measurements: 33.33 sq.yards
Measurements for constructed area: 300 sq.ft.
Market value of the property- Rs.10 lakhs D.Hr. value - Rs.8 lakhs
Amin value- Rs. 12 lakhs

K. ABDUL RASHEED,
D. SAVITHA RANI,
ADVOCATES FOR D.HR.
ADONI.

విద్యార్థులపై ఎలుకల దాడి

గుత్తి గిరిజన హాస్టల్‌లో ఘటన

ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం జిల్లా)

అనంతపురం జిల్లా గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలో ఉన్న సేవాఘడ్ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి విద్యార్థులపై ఎలుకలు దాడి చేసి గాయపరిచాయి. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం... గురుకుల పాఠశాలలో విద్యార్థులు సోమవారం రాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి గాఢనిద్రలో ఉండగా దాదాపు 30 మంది విద్యార్థులను ఎలుకలు కరిచాయి. ఉదయం నిద్ర లేచిన విద్యార్థులు చేతులు, కాళ్లు, శరీరంపై రక్తపుగాట్లు ఉండటంతో భయందోళన చెందారు. వెంటనే విషయాన్ని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విజయకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. గాయపడ్డ విద్యార్థులను చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు రెండ్రోజుల పాటు చికిత్స తీసుకోవాలని సూచించారు. ఎలుకల దాడితో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదమూ ఉండదని వైద్యులు తెలిపారు. కాగా గురుకుల పాఠశాలలో ఎలుకలతో పాటుగా విష పురుగుల సంచారం అధికంగా ఉందని వాటిని నివారించాలని విద్యార్థులు కోరుతున్నారు.

మద్యం దుకాణంలో చోరీ

సూపర్‌వైజర్, వాచ్‌మెన్‌ను కట్టేసి మద్యం అపహరణ

ప్రజాశక్తి - లావేరు

శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం మురపాక సమీపంలోని గుంటుకుపేట కూడలిలో ఉన్న మద్యం దుకాణంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గుర్తు తెలియని పది మంది వ్యాన్‌లో వచ్చి దుకాణం వద్ద కాపలాగా ఉన్న సూపర్‌వైజర్ వడ్డి అనంతరావు, వాచ్‌మెన్ గొర్లె గౌరినాయుడును కొట్టి వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాల తాళాలను లాకున్నారు. నోట్లో గుడ్డలు కుక్కి తాళ్లతో వారిని చెట్టుకు కట్టేశారు. దుకాణం గోడకు కన్నం పెట్టి సుమారు రూ.12 లక్షల విలువైన 7087 మద్యం సీసాలను అపహరించారు. వేకువజామున అటుగా వచ్చిన స్థానికులు వారిని చూసి కట్లు విప్పారు. చోరీ విషయం తెలుసుకున్న ఎస్‌పి జి ఆర్ రాధిక, ఎఎస్‌పి విఠల్‌రావు, డిఎస్‌పి ఎం మహేంద్రతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తీరుపై సూపర్‌వైజర్, వాచ్‌మెన్‌ను ఆరా తీశారు. డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీమ్ ఘటనా స్థలిని పరిశీలించింది. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే వారిని పట్టుకుంటామని ఎస్‌పి తెలిపారు. ఆమె వెంట జె ఆర్ పురం సిఐ స్వామినాయుడు, లావేరు, జి సిగడాం, ఎచ్చెర్ల ఎస్‌ఐలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఆరబోతకు అవస్థలు

- తేమ శాతం ని'బంధనాలు'తో తప్పని కష్టాలు
- వారం రోజులు ఆరబెడితేనే కొనుగోలు
- రైతుకు తడిసి మోపెడవుతున్న ఖర్చులు

ధాన్యం ఆరబోస్తున్న కూలీలు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

అప్పులు చేసి ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం విధించిన పలు నిబంధనలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలంటే అనేక అవస్థలు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా తేమ శాతం నిబంధన ధాన్యం వెంటనే అమ్ముకోవడానికి అడ్డంకిగా మారింది. నూర్పిడి అయిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే వారం రోజులపాటు పూర్తిగా ఆరబెడితేనే ఆర్‌బికెల్లో కొనుగోలు చేస్తున్నారు. దీంతో, ఆరబెట్టేందుకు అదనపు ఖర్చవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 3.37 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. సుమారు 5.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 1.65 లక్షల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. దాదాపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. దీనిలో ఇప్పటి వరకు 43,967 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే అధికారులు కొనుగోలు చేశారు. తేమ కారణంగా మిగిలిన ధాన్యం ఇంకా రైతుల వద్దే ఉంది. దీంతో. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో పడ్డారు.

అదనపు ఖర్చులు

ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా పలు నిబంధనల వల్ల రైతులకు అదనపు ఖర్చులు తప్పడం లేదు. వాతావరణ అనుకూల పరిస్థితుల్లో ఎక్కువమంది రైతులు యంత్రాల ద్వారా వరి కోతలను పూర్తి చేస్తున్నారు. ఈ ధాన్యంలో 17 శాతం మించి తేమ ఉంటోందంటూ అధికారులు కొనుగోలు చేయట్లేదు. దీంతో, పంట కోసినప్పటి నుంచి దాదాపు వారం రోజులు ఆరబెట్టాల్సి వస్తోంది.

ఒక ఎకరా ధాన్యం ఆరబోతకు రోజుకు పది టార్పాలిన్లు అవసరం అవుతున్నాయి. ఒక్కో టార్పాలిన్‌కు రోజుకు రూ.15 అద్దె చెల్లించాలి. ఇలా వారం రోజులకు రూ.1,050, అరబోతకు కూలి ఖర్చులతో కలుపుకొని ఎకరాకు రూ.6,650 నుంచి రూ.8,050 అవుతోందని రైతులు చెబుతున్నారు. ధాన్యంలో వ్యర్థాలను తొలగించే బాధ్యత కూడా రైతులదే. ఇలా అదనపు ఖర్చులు భరించలేని కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.

ఐదు రోజులుగా ఆరబెడుతున్నాను

నేను మూడున్నర ఎకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేశాను. అప్పు చేసి పెట్టుబడి పెట్టాను. అల్పపీడనంతో వరి కోత యంత్రం ద్వారా పూర్తి చేశాను. తేమ శాతం ఎక్కువ ఉందంటూ అధికారులు చెప్పడంతో ఐదు రోజులుగా ధాన్యాన్ని ఆరబెడుతున్నాను. మరో రెండు రోజులు ఆరబెడితేనేగానీ ధాన్యం కొనలేమని చెబుతున్నారు రోజుకు కూలి ఖర్చులు, టార్పాలిన్ల అద్దె, ఇతర ఖర్చులు కలిసి రూ.1,150 వరకూ ఖర్చు అవుతోంది.

- వాసంశెట్టి కోటేశ్వరరావు, కౌలు రైతు, చంద్రంపాలెం, సామర్లకోట మండలం

నిబంధనలు సడలించాలి

ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాను. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో యంత్రాల ద్వారా కోతలు పూర్తి చేశాను. తేమ శాతం నిబంధనతో వారం రోజులుగా ధాన్యాన్ని జాతీయ రహదారిపై ఆరబెడుతున్నాను. టార్పాలిన్లకు, కూలి, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ప్రభుత్వం నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- అత్తిలి సూర్యనారాయణమూర్తి, రైతు, సర్పవరం, కాకినాడ రూరల్

అలీ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు సిఎం హాజరు

అలీ కుమార్తె వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు, సినీ నటుడు అలీ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ మంగళవారం జరిగిన ఈ వేడుకలో ముఖ్యమంత్రి హాజరై నూతన వధూవరులు మహ్మమద్ ఫాతిమా రమేజున్, షేక్ షహయాజ్‌లను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం వెంట వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ, శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఇ

డయల్ యువర్ ఎస్ఇకి 13 ఫిర్యాదులు

ప్రజాశక్తి -కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయంలో ఎస్ఇ చాంబర్లో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమానికి 13 ఫోన్ కాల్స్ వచ్చాయని ఎస్ఇ ఎం. ఉమాపతి తెలిపారు.ఇందు ప్రధానంగా బిల్లులకు సంబంధించి రెండు.విద్యుత్తు లైన్లకు సంబంధించి 5, స్తంభాలకు సంబంధించి రెండు, తరచూ విద్యుత్తు అంతరాయం గురించి రెండు, ఇతరములు రెండు ఫోన్ కాల్స్ వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి సమ్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఇతో పాటు డి.ఇ విజయభాస్కర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెడ్డిపోగు బజారన్న

5 న సంక్షేమ హాస్టళ్ల దుస్థితిపై కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, హాస్టళ్ల దుస్తితి పై డిసెంబర్ 5 న ఛలో కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నామని, ప్రతి విద్యార్థి పాల్గొని జయప్రదం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న పిలుపు నిచ్చారు. మంగళవారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేయక పోవడంతో హాస్టల్ భవనాలు వర్షాలకు లీకేజీ అవుతూ ఉండటంతో వర్షానికి తడుస్తూ విద్యార్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అన్నారు. అందమైన భవనాల మాటేమో గానీ ముందు ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టండి, వేసుకునేందుకు బట్టలు, కప్పుకోవడానికి దుప్పట్లు ఇవ్వండని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచక,కాస్మెటిక్ చార్జీలు అందజేయక అనేక రకాలుగా విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తూన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మల్లపు శాంతరాజు, నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బొగ్గుల రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి జాలీల్ బాషా, కర్నూలు పార్లమెంట్ అధికార ప్రతినిధి దరూరు రామ్ ప్రకాష్ పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరానికి హర్షద్ బాషా ఎంపిక

ప్రజాశక్తి - కర్నూల్ స్పోర్ట్స్

ఈ నెల 28 నుంచి డిసెంబర్ 5 వరకు చిత్తూరు జిల్లాలో జరగనున్న రాష్ట్ర బాస్కెట్ బాల్ జూనియర్ శిక్షణ శిబిరానికి కర్నూలు నగరానికి చెందిన హర్షద్ బాషా ఎంపికయ్యాడు. మంగళవారం కర్నూలు నగరంలోని సస్యహోటల్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడారు. స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

నష్టపరిహారం కింద ఓ రైతుకు రూ 25.87

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలకు జమ చేయించారు. నష్ట పరిహారం కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతులకు దిమ్మతిరిగేలా వారి ఆశలపై నీళ్ల చల్లుతూ నష్టపరిహారం జాబితాలో పేర్లు వచ్చాయి. కల్లూరు మండలం గోకులపాడు గ్రామానికి చెందిన పదిమంది రైతులకు మాత్రమే నష్టపరిహారం జాబితాను అధికారులు ప్రకటించారు. దీనిలో 9 మంది రైతులకు పత్తి పంట, ఒక రైతుకు మాత్రమే మొక్కజొన్న పంటకు నష్టపరిహారం వచ్చింది. గ్రామంలోని మిగిలిన రైతులను గాలికి వదిలేశారు. ఈ పదిమంది రైతులకు నష్టపరిహారం వచ్చిన జాబితాను పరిశీలిస్తే ఎం.లక్ష్మి వరదారెడ్డి అనే రైతుకు పత్తి పంట నష్టానికి కేవలం రూ.25.87 పైసలు వచ్చినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీంతో గ్రామంలోని రైతులు అవాక్కయ్యారు. రైతులను ఇలా దగా చేస్తారా అని అధికారుల పై మండిపడుతున్నారు.

నేడే గురజాడ వర్ధంతి సభ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గురజాడ 107వ వర్ధంతి సభను స్థానిక సి.క్యాంపు లోని టీజీవి కళాక్షేత్రం లలిత కళా సమితిలో బుధవారం సాయంత్రం 5.30 గం లకు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సుందరయ్య స్ఫూర్తికేంద్రం చైర్మన్ కె.ప్రభాకర్ రెడ్డి, కన్వీనర్ జెఎన్.శేషయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిటైర్డ్ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య మేడిపల్లి రవికుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, కవి,రచయిత, తెలకపల్లి రవి హాజరవుతున్నారు. ఈ సభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలు, డాన్స్ పోటీల్లో పాల్గొన్న విజేతలకు మెమెంటో, ప్రశంస పత్రాలు అందజేస్తారు. ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొని గురజాడ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.

కర్నూలు నుండి షిరిడికి ఎసిఇంద్ర బస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దత్త జయంతి సందర్భంగా కర్నూలు-1 డిపో నుండి డిసెంబర్ ఆరు నుంచి కర్నూలు నుండి షిర్డీకి ఇంద్ర ఎసి బస్సు నడుపనున్నామని వన్ డిపో మేనేజర్ కె.సుధారాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ బస్సు కర్నూలు నుండి ఆరున ఉదయం 6.00 గంటలకు బయలు దేరి ఏడున ఉదయం 6.00 గంటలకు షిర్డీకి చేరుతుందన్నారు. తిరుగు ప్రయాణంలో 8న ఉదయం 6.00 గంటలకు షిర్డీ నుండి బయలు దేరి 9న ఉదయం 10.00 గంటలకు కర్నూలు చేరుతుంది. ఈ యాత్రలో (1) తుల్జాపూర్ (భవాని అమ్మవారు), (2) షిర్డీ (సాయి బాబా), (3) ఎల్లోరా (ప్రపంచ ప్రసిద్ధి చెందిన గుహలు) , (4) గృష్ణేశ్వర్ (ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి) మొదలైన 4 క్షేత్రాలు చూపుతామన్నారు. రాను పోను బస్సు చార్జీ ఒక్కొక్కరికి రూ. 4000-00. ముందస్తు టికెట్లు ఆర్‌టిసి బస్సు స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్లలో , ఆర్.టి.సి. అధీకత ఏజంట్ల వద్ద , ఆన్ లైన్ (apsrtconline.in) లో కూడా తీసుకోవచ్చున్నారు. కావునా ప్రయాణీకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు అసిస్టెంట్ మేనేజరు (ట్రాఫిక్) , కర్నూలు 1 డిపో ఫోన్ నంబరు 7702774358 తో సంప్రదించాలన్నారు.

55 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారని స్వాధీనం చేసుకున్నామని జిల్లా విజిలెన్స్ ఎస్‌పికె.తిరుమలేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం తనకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు విజిలెన్స్ సిఐ కేశవరెడ్డి, తహశీల్దార్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణ శివారులోని పెట్రోల్ బంక్ వద్ద ఒక లారీలో 55 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా వాటిని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామని చెప్పారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-తుగ్గలి

ఆర్థికంగా ప్రతి మహిళ ఎదగాలని, అదేవిధంగా అక్షరాస్యత వైపు ప్రతి ఒక్కరు మొగ్గు చూపాలని, బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తుగ్గలి ఎపిజిబి మేనేజర్ శ్రీలత అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో పొదుపు మహిళలకు ఆర్థిక, అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ పొదుపు మహిళలు ఆర్థికంగా బలపడాలన్నారు. ఆంధ్ర గ్రామీణ ప్రగతి బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే సున్నా వడ్డీ వర్తిస్తుందన్నారు. సకాలంలో రుణాలు తీసుకున్న వారికి రుణాలు కూడా బ్యాంకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయులు మాధవి, సిసి ఆంజనేయులు, వైసిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సుంకన్న, నాగన్న, రంజాన్ వల్లి, సుధాకర్‌రెడ్డి పులి శేఖర్, బ్యాంకు సిబ్బంది పొదుపు మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఇజిబి మేనేజర్ శ్రీలత

పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత : ఎస్పీ

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

పోలీసు సిబ్బంది సంక్షేమం ప్రాధాన్యతనిస్తూ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మొత్తం 26 మంది మెడికల్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు అక్కడికక్కడే తగిన పరిష్కారం భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ఎఒ సురేష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐ లక్ష్మయ్య పాల్గొన్నారు

పోలీసుల సమస్యలు వింటున్న ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్

విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎంపిపి , తదితరులు

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపిపి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ పట్టణంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం పత్తికొండ ఎంపిపి నారాయణ దాసు, వైస్ ఎంపిపి బలరాం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు .అనంతరం ఎంపిపి నారాయణ దాసు విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోసూర్ ఎంపిటిసి నెట్టికల్ ఎంఇఒ మస్తాన్‌వలి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

జాతీయ సాఫ్ట్ బాల్‌లో ఎపి జట్లు మొదటి స్థానం కైవసం

ప్రజాశక్తి - కర్నూలు స్పోర్ట్స్

కర్నూలు మాంటిసోరి ఏ.క్యాంప్ అథారిటీ స్టేడియం వేదికగా జరిగిన జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ బాల బాలికల జట్లు డబుల్ క్రౌన్ సాధించాయి. 22 రాష్ట్రాల నుండి దాదాపు 900 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి, సెట్కూరు సిఇఒ రమణ, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్.మౌర్యలు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు వ్యక్తి మానసిక, శారీరిక ఎదుగుదలకు తోడ్పడతాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన ఆంధ్రప్రదేశ్ బాల,బాలికల జట్లకు బహుమతి ప్రదానం చేసి క్రీడాకారులకు శుభాశీస్సులు అందజేశారు. మాంటిసోరి స్కూల్స్ అధినేత రాజశేఖర్ మాట్లాడారు.

పెరవలి రంగనాథ స్వామి ఆలయ హుండి లెక్కింపు

ప్రజాశక్తి - మద్దికెర

మండల పరిధిలో పెరవలి గ్రామంలో వెలసిన శ్రీరంగనాథుని పర్మినెంట్ హుండీలు లెక్కించామని ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈవో మాట్లాడుతూ దేవస్థాన ప్రాంగణంలో హుండి లెక్కించగా మొత్తం రూ.12 లక్షల 86 వేల ఎనిమిది వందల తొంబై రెండు రూపాయలు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 37 వ వార్డు 96 వ సచివాలయం వీకర్ సెక్షన్ కాలనీలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, స్థానిక వార్డ్ కార్పొరేటర్ అయేషా సిద్ధిఖా, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్ ఏ.నాగ లక్ష్మీరెడ్డి, వై కా పా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి,దిశ కమిటీ మెంబర్ ఎరుకల రాజు, నాయకులు షరీఫ్ రంగారెడ్డి,శంకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, 37 వ వార్డు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలను సత్వరం పూర్తి చేయాలి

ప్రజాశక్తి సి బెళగల్

ప్రభుత్వ భవనాలను సత్వరం పూర్తి చేయాలని పిఆర్ఇఇ మద్దన్న అన్నారు. మంగళవారం పరిషత్ కార్యాలయంలో సమీక్షించి మాట్లాడారు. మండలంలో రైతు భరోసా-15, సచివాలయాలు-16, ఆరోగ్య కేంద్రాలు-14 కాగా అందులో ఓ పది భవనాలు అసలు నిర్మాణాలకు నోచుకోలేదని అన్నారు. సర్పంచులు,ఎంపీటీసీలు శ్రద్ధ చూపి పనులను సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణకు చర్యలు

పిడి అమర్నాథ్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



మాట్లాడుతున్న పిడి అమర్‌నాథ్‌రెడ్డి

ఉపాధి కూలీల వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి ఎపిడిలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో సాయంత్రం ఆయన చాంబర్లో ఎపిడిలతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉపాధి పనులను అన్ని గ్రామాల్లో పెట్టాలన్నారు. కూలీలు వలసలు వెళ్లకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం చేపట్టిన ఉపాధి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఆధార్ సీడింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. మెటీరియల్ కాంపోనెంటుతో కూడిన నిర్మాణ పనులు పూర్తికి దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాష, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ సిద్ధ లింగమూర్తి, పరిపాలనాధికారి నాగేశ్వరరావు ఇతర ఎపిడిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

బుధవారం 30 నవంబర్ 2022

5

నంద్యాల



చిన్న వ్యాపారులను తొలగించరాదని కమిషనర్‌కు విన్నవిస్తున్న సిపిఎం నాయకులు

పశుసంవర్ధక

ఖాళీల భర్తీకి మోక్షమెప్పుడో...?

- ఉన్న వారిపైనే అధిక పని భారం
- పశువులకు, జీవాలకు అరకొర సేవలు
- ఇబ్బందుల్లో పశు పోషకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా పశుసంవర్ధక శాఖను పోస్టుల ఖాళీల బెడద పట్టి పీడిస్తుంది. పోస్టుల భర్తీకి మోక్షం ఎప్పుడు లభిస్తుందోనని నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. పోస్టులను వదిలితే అర్హత కలిగిన అభ్యర్థులు 518 పోస్టులలో కొలువు తీరవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రభుత్వం పోస్టుల భర్తీకి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.. అన్ని శాఖల్లో ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా పశు సంవర్ధక శాఖలో మాత్రం భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేయకపోవడంపై ఉద్యోగుల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. సిబ్బంది తక్కువ ఉండటం వల్ల ఉన్న వారిపైనే పని భారం పెరగడంతో పాటు.. పాలన కుంటుపడుతోంది. పశువులకు, గేదెలకు, గొర్రెలకు, ఇతర జీవాలకు సరైన సేవలు అందించలేకపోతున్నారు.

జిల్లాలో ఎడి స్థాయిలో పశు వైద్య శాలలు 15, వెటర్నరీ

డిస్పెన్సరీలు 78, గ్రామీణ పశు వైద్యశాలలు 99, రైతు భరోసా కేంద్రాలు 378 ఉన్నాయి. జిల్లాలోని పశు సంవర్ధక శాఖలో వివిధ కేడర్లలో మొత్తం 490 పోస్టులు, రైతు భరోసా కేంద్రాల్లోని పశు సంవర్ధక సహాయకులు 378 పోస్టులు ఉన్నాయి. వీటిలో రైతు భరోసా కేంద్రం సహాయకులు 296 పోస్టులు ఖాళీలున్నాయి. అలాగే పశుసంవర్ధక శాఖలో 222 పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఖాళీలు ఉండటం వలన గ్రామీణ ప్రాంతాల్లోని పశువులకు వైద్య సేవలు అందించడంలో, రైతులకు పాడి పశుసంపదపై సలహాలు, సూచనలు సలహాలు ఇచ్చేందుకు సిబ్బంది కరువయ్యారు. పశు సంవర్ధక శాఖలో కేటగిరి వారిగా చూస్తే డిప్యూటీ డైరెక్టర్ క్యాడర్‌లో 1 పోస్టు, వెటర్నరీ వైద్యులు 2, పశుగణ సహాయకులు 25, కాంపౌండర్లు 43 పోస్టులు, పశుగణకులు 3, సీనియర్ అసిస్టెంట్లు 3, జూనియర్ అసిస్టెంట్ 1, టైపిస్టు స్టెనోగ్రాఫర్ 6, డ్రైవర్లు 4, అటెండర్లు 126, రాత్రి కాపలాదారు 3 మొత్తం 122 పోస్టులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగానే ఉన్నాయి. వీటిని భర్తీ చేయడంలో పాలకులు శ్రద్ధ చూపకపోవడంతో ఈ శాఖలో పాలన పూర్తిస్థాయిలో సాగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కాంపౌండర్ 43 పోస్టులు ఖాళీ ఉండడంతో పశు వైద్యం పడకేస్తుంది.. గ్రామీణప్రాంతాల్లో పశువులకు ఏదైనా రోగం వచ్చినా, ఆరోగ్యం బాగులేకపోయినా కాంపౌండరే చూడాల్సింది.. సేవ చేయాల్సింది.. అలాంటిది ఏకంగా 43 పోస్టులు ఖాళీగా ఉండటం వలన ఇబ్బంది ఏర్పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణ కలిగిన రైతులకు సరైన సేవలు అందడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం పశుసంవర్ధక శాఖపై ప్రత్యేక దృష్టి సారించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైల్వే స్టేషన్ వద్ద

చిన్న వ్యాపారులను తొలగించరాదు

- మున్సిపల్ కమిషనర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర గత 40 ఏళ్లకు పైబడి చిన్న చిన్న దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులను తొలగించరాదని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో చిన్న వ్యాపారస్తులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ మాట్లాడుతూ దాదాపు 60 కుటుంబాలకు పైగా ఇక్కడ షాపుల ద్వారా బతుకుతున్నాయని అన్నారు. గత 40 ఏళ్లుగా రైల్వే స్టేషన్ దగ్గర చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని రైలు నుండి దిగే ప్రయాణికులకు అన్ని రకాల వస్తువులు, బోజన సదుపాయాలు కల్పిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులను తొలగించరాదని గతంలో అనేక మార్లు మున్సిపల్ కమిషనర్లకు విన్నవించుకున్నామని, వారు కొంత అవకాశం ఇచ్చారని చెప్పారు.మీరు కూడా రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులను తొలగించకుండా, వారి కుటుంబాలను రోడ్డుమీద పడకుండా చూడాలని కోరారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత చేస్తున్న పట్టణ అభివృద్ధికి సిపిఎం వ్యతిరేకం కాదని, అయితే చిన్న వ్యాపారస్తుల కడుపులు కొట్టొద్దని తెలిపారు. గతంలో ఇదే విధంగానే రైల్వే వాళ్లు రైల్వే పెట్టెలతో అందంగా షాపులను వీరి నిధులతోనే నిర్మించి మళ్లీ ఇక్కడ పర్మిషన్ రాలేదని కూల్చివేయడంతో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఆ అప్పులు తీర్చుకోలేక నేటికీ వడ్డీలు కట్టుకునే పరిస్థితి ఉందన్నారు. ఇక్కడే షాపులు పెట్టుకుంటూ కొనసాగించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్, పట్టణ కమిటీ సభ్యులు మాదాల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు తోట మద్దులు, మాజీ కౌన్సిలర్ శంకరయ్య, రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులు గఫూర్, షేక్ షా, వెంకటేశ్వర్లు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

బాలికను తల్లికి అప్పగిస్తున్న పోలీసులు

సినీఫక్కీలో బాలిక కిడ్నాప్

- గంటలోనే ఛేధించిన పోలీసులు
- దుండగులు అరెస్టు - బాలికను సురక్షితంగా తల్లికి అప్పగింత

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లి గ్రామంలో దుండగులు పదేళ్ల బాలికను కిడ్నాప్ చేసిన ఘటన మంగళవారం కలకలం సృష్టించింది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి గంటలోపే దుండగులను పట్టుకుని బాలికను రక్షించారు. బాలికను పోలీసులు సురక్షితంగా తల్లి శివ కుమారికి అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు కోవెలకుంట్ల సిఐ నారాయణరెడ్డి వెల్లడిం చారు. 'బందార్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉష వద్దకు మధ్యాహ్నం 1:40 నిమిషాలకు మొహానికి మాస్క్ వేసుకున్న ఓ వ్యక్తి వచ్చాడు. మీ అవ్వ కిందపడిందని చెప్పాడు. ఉషను స్కూల్ నుండి బయటికి పిలుచు కొచ్చాడు. అది గమనించిన స్కూల్ ఉపాధ్యాయుడు విద్యా సాగర్ బయటికి వచ్చాడు. వారిని వెంబడించే లోగా మాస్క్ వేసుకున్న వ్యక్తితో పాటు వచ్చిన బురఖా ధరించిన మహిళ ఇద్దరు కలిసి అమ్మాయిని వారు తెచ్చుకొన్న మోటార్ సైకిల్ మధ్యలో కూర్చో బెట్టుకొని వెళ్లిపోయారు. వెంటనే ఉపాధ్యాయుడు గ్రామస్తులకు, కొలిమిగుండ్ల స్టేషన్ ఎస్ఐ రమేష్ రెడ్డికికి, కోవెలకుంట్ల సిఐ నారాయణ రెడ్డికి సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు బృందాలుగా ఏర్పడి కిడ్నాపర్ల కోసం గాలింపు ముమ్మరం చేశారు. కిడ్నాపర్లు పోలీసులను గమనించి తాడిపత్రిలోని ఓ ఇంటిలో అమ్మాయిని పెట్టి పరారు అయ్యారు. పోలీసులు వెంటనే బాలికను రక్షించి, కిడ్నాపర్లు మాల మేరీ, షేక్ అబ్దుల్‌లను పట్టుకున్నారు. బాలికను స్టేషన్‌కు తీసుకొచ్చి తల్లి శివకుమారికి అప్పగించారు. బాలిక కిడ్నాప్‌కు కారణం మాల మేరీ భర్త పాప తల్లితో చనువుగా ఉంటున్నాడని, తనని నిర్లక్ష్యం చేస్తుందని మనస్సులో ఉంచుకొని, పాపని ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతో కిడ్నాప్ చేసి వుండవచ్చని పోలీసులు తెలిపారు. సురక్షితంగా పాప బయట పడటంతో పాటు ముద్దాయిలను పట్టుకున్నామని, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. పాప తల్లి శివ కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పాపను రక్షించినందుకు పోలీసులను పలువురు అభినందిస్తున్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎం.నాగేశ్వరరావు, ఎం.సుధాకర్

ప్రజాశక్తి - బేతంచెర్ల

వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా 2వ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బేతంచెర్లలో మురళీధర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎం.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కోయిలకుంట్ల ఎం.సుధాకర్‌లను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా డి.సద్దాం హుస్సేన్, కె.ఈశ్వరమ్మ, పి.బాలయ్య, పి.డేవిడ్, సహాయ కార్యదర్శులుగా ఎన్.హైమావతి, పి.పకీర్ సాహెబ్, నరసింహ నాయక్, ఎం.స్వాములు, జిల్లా కోశాధికారిగా ఆర్.ఈశ్వరయ్యతో పాటు 20 మందిని కమిటీ

ఎం.నాగేశ్వరరావు

ఎం.సుధాకర్

సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యకాసం జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రెండవ జిల్లా మహాసభల సందర్భంగా ప్రతినిధులు ప్రవేశపెట్టిన తీర్మానాలను ఆమోదిస్తూ భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పుకొట్టే విధంగా ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాలలోని పద్మావతి నగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి జగనన్న క్రీడా పోటీలను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషాలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ పోటీలు మంగళ, బుధవారాల్లో జరుగుతాయని తెలిపారు. నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపికైన జట్లతో జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఎంఎన్‌వి.రాజు, కౌన్సిలర్ ఎస్.సాయి రామ్ రెడ్డి, సోమశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్సీ

పట్టణాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణం సుందరీకరణలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆర్అండ్‌బి, మున్సిపల్, జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డితో కలిసి ఆటోనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, ఐటిసి సెంటర్, బొమ్మల సత్రం ఫ్లైఓవర్, రైతు నగరం ఫ్లైఓవర్, నూనెపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి కాలినడకన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వరకు, సాయిబాబా నగర్ ఆర్చి నుండి కెసి కెనాల్ కార్యాలయం వరకు, టెక్కే వ్యవసాయ మార్కెట్, చిన్న చెరువు కట్ట, బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూమ్, పశు సంవర్ధక శాఖ కార్యాలయం తదితర పలు ప్రాంతాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. అభివృద్ధికి సంబంధించిన అంశాలపై స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. రోడ్డు కనెక్టివిటీ, డ్రెయినేజీ, పార్కింగ్ ప్రదేశాలు, పార్కుల అభివృద్ధి, ట్రాఫిక్ సర్దుబాటు తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బొమ్మలసత్రం, రైతు నగరం ఫ్లైఓవర్ నుండి నూనెపల్లి ఫ్లైఓవర్ మీదుగా ఇటీవల నిర్మించిన రోడ్ల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఆటో నగర్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన పార్క్, బ్రిడ్జిపై వేసిన పలు చిత్రాలను పరిశీలించి పారిశుధ్యంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ ఇంజనీర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఐటిసి కంపెనీ సర్కిల్ సమీపంలో

పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

రహదారి విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో అంబులెన్సు పార్కింగ్ చేసేందుకు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెక్కె వ్యవసాయ మార్కెట్, సాయిబాబా నగర్ ఆర్చ్, ఏపి ఎస్పీడీసీఎల్ కార్యాలయ సమీప ప్రదేశాలను పరిశీలించి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూమ్ ను పరిశీలించి సంబంధిత దస్త్రాన్ని సర్క్యులేట్ చేయాల్సిందిగా ఆర్డీవో శ్రీనివాసులును ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధిలో భాగంగా గ్రావెల్ రోడ్డు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మేజర్ పంచాయతీలో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా దాసరపల్లి కాలనీ, కస్తూరిబా గురుకుల పాఠశాల వెళ్లే రహదారిలో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు సర్పంచ్ బైరి విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ గ్రావెల్ రోడ్డు పనులు వైసిపి నాయకుడు బైరీ బ్రహ్మం పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు. హైస్కూల్ వెనుక భాగం నుంచి గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు 2 కిలోమీటర్ల పైన దాసరపల్లి కాలనీలోని వీధుల్లో, కస్తూరిబా గురుకుల పాఠశాల వరకు మండల పరిషత్ అభివృద్ధి నిధుల కింద చేపట్టామన్నారు. రోడ్డు నిర్మాణం పట్ల కాలనీ ప్రజలతో పాటు గ్రామస్తులు సర్పంచికు కృతజ్ఞతలు తెలియజేశారు.

6న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని ఆకుమల్ల గ్రామంలో కాశిరెడ్డి నాయన స్వాముల వారి 27వ ఆరాధన మహోత్సవం సందర్భంగా డిసెంబర్ 6న ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వైఎస్ ఖాశీంచ, సుదాకర్ రెడ్డి దారెడ్డిలు మంగళవారం తెలిపారు. విజేతలకు బహుమతులు వరుసగా రూ. 10 వేలు, రూ. 5 వేలు, రూ.3 వేలు, రూ. వెయ్యి, మెడల్స్, బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫండెర్ బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్లు పేర్లను డిసెంబర్ 4లోపు రూ.400లు చెల్లించి నమోదు చేసువాలని, వివరాలకు సెల్ 9603858147, 8179766825 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో క్రీడలో విద్యార్థినిల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నంద్యాలలోని రామకృష్ణ పిజి కాలేజీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో పట్టణంలోని ఇండియన్ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. 7వ తరగతి విద్యార్థిని ఫౌజియా బంగారు, వెండి పతకాలు, ఆఫ్‌సిన్ బ్రాంజ్ మెడల్ సాధించారు. విద్యార్థినిలను ప్రిన్సిపల్ దస్తగిరి, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్వర్ రెడ్డితో పాటు నాగరాజు, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న డైరెక్టర్

దాత పేరు తొలగింపు సబబు కాదు

- పాడురంగ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్ గడ్డం రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కోయిలకుంట్ల

స్థానిక పాండురంగ స్వామి దేవాలయ అభివృద్ధికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పాటుపడి, ప్రాంగణంలో వ్యాపార అభివృద్ధికి రూ.12 లక్షలు వెచ్చించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారని, నేడు కాంప్లెక్స్ పైన ఉన్న ఆయన పేరును నేడు వైసిపి నాయకులు తొలగించడం సబబు కాదని పాండురంగ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ మెంబర్ గడ్డం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎంతో ప్రసిద్ధి కలిగిన దేవస్థానం పాండురంగ స్వామి దేవస్థానం అన్నారు. 2018లో బిసి జనార్ధన రెడ్డి బనగానపల్లె ఎమ్మెల్యేగా వున్నప్పుడు పాండురంగ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, కోవెలకుంట్ల గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయ అభివృద్ధి, ఆలయ అదనపు ధూప దీప కార్యక్రమాల కోసం సొంత నిధులు రూ. 12 లక్షలు వెచ్చించారని చెప్పారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు పాండురంగ స్వామి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించినట్లు తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా ఆలయానికి ప్రతి నెలా రెంట్ల ద్వారా కొంత మొత్తం నగదు ఆదాయం వస్తుందని చెప్పారు. బిసి జనార్ధన రెడ్డి చేసిన సహాయానికి కృతజ్ఞతగా ఆలయ కమిటీ సభ్యులు షాపింగ్ కాంప్లెక్స్‌కు 'శ్రీ పాండురంగ స్వామి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకరించిన దాత బిసి జనార్ధన రెడ్డి' అని నామకరణంగా బోర్డ్ వేశారన్నారు. ప్రస్తుతం వైసిపి నాయకులకు బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు కష్టాలు, ఇబ్బందులు కనపడడం లేదు కానీ బిసి జనార్ధన రెడ్డి పేరు మాత్రం ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ మీద కనపడిందన్నారు. వెంటనే వైసిపి నాయకులు ఆలస్యం లేకుండా ఆలయ కమిటీపై వత్తిడి చేయించి కాంప్లెక్స్‌పై బిసి జనార్ధన రెడ్డి పేరును తొలగించారన్నారు. ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎవరి పేరు పెట్టాలని వారికి ఉందో వారికే తెలియాలన్నారు. ఏదైనా అధికార పార్టీ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం మీద దృష్టి పెట్టాలి గానీ ఇలా పాండురంగ స్వామి దేవస్థానం సాక్షిగా పాడు రాజకీయాలు చేయవద్దని ఆయన హితవు పలికారు.



మాట్లాడుతున్న గడ్డం రామకృష్ణా రెడ్డి

సుబ్రమణ్య ఆలయంలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కాటసాని

ఘనంగా సుబ్రమణ్య షష్టి వేడుకలు

పాణ్యం : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్రమన్యేశ్వర స్వామి షష్టి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈఓ రామకృష్ణ, ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నారయణ స్వామిలు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. వైసిపి నాయకులు, సర్పంచి, అర్చకులు కిట్టయ్య, సురేష్ శర్మ, దేవస్థానం సిబ్బంది సుబ్బారెడ్డి, ఎస్ఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మహానంది ఆలయ హుండీ కానుకలు లెక్కింపు

- ఆదాయం రూ. 63 లక్షల 71 వేలు

మహానంది : ప్రముఖ శైవక్షేత్రం మహానంది పుణ్యక్షేత్రంలోని ఉభయ దేవాలయంల హుండీలో భక్తులు చెల్లించుకున్న కానుకలను మంగళవారం ఆలయ ఇఒ చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో అభిషేక మండపంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ 49 రోజులకు గాను 63 లక్షల 71 వేల 256 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ మధు, ధర్మకర్త మండలి సభ్యులు, దేవదాయ శాఖ గ్రూప్ టెంపుల్స్ ఇఒ జనార్ధన్, పలు సేవా సమితి సేవకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరటి, బత్తాయి పంటలను ఉద్యానశాఖ అధికారి పరిశీలన

కొలిమిగుండ్ల : మండలంలోనిమదనంతపురం, అబ్దుల్లాపురం గ్రామాలలో రైతులు సాగు చేసిన అరటి, బత్తాయి పంటలను ఉద్యాన శాఖ అధికారి ధరణి మంగళవారం పరిశీలించారు. అరటి, బత్తాయి, దానిమ్మ, టమోటా, పుచ్చకాయ పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో విహెచ్ఎ శ్రీధర్, సందీప్, రైతులు పాల్గొన్నారు.

రుద్రవరం మండల ఎఒగా అల్లిపీరా

రుద్రవరం : రుద్రవరం మండల వ్యవసాయ అధికారిగా అల్లిపీరా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీకృష్ణను డిప్యూటేషన్‌పై దొర్నిపాడు మండలానికి నియమించారన్నారు. ఆయన స్థానంలో పొద్దుటూరులో టెక్నికల్ ఏవోగా విధులు నిర్వహిస్తున్న తనను డిప్యూటేషన్‌పై నియమించారని తెలిపారు. పంటల సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు రైతులకు వివరిస్తూ, దిగుబడులు అధికంగా సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రూ.7.81 కోట్లతో తాగునీటి ట్యాంకుల నిర్మాణం

రుద్రవరం : రుద్రవరం మండలంలోని పలు గ్రామాలలో జల్ జీవన్ మిషన్ కింద రూ.7.81 కోట్లతో రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూసీ ఏఈ ప్రమోద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామాలకు 100 శాతం తాగునీరు సరఫరా చేసేందుకు జీవో 918 కింద నిధులు మంజూరయ్యాయన్నారు.

హెచ్ఐవి బాధితులను చులకనగా చూడరాదు

గోస్పాడు : హెచ్ఐవి బాధితులను సమాజంలో చులకనగా చూడరాదని, వారి పట్ల ప్రేమగా మాట్లాడాలని, కుటుంబ సభ్యులు మద్దతుగా ఉండాలని గోస్పాడు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ తెలిపారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం గోస్పాడులోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ ఖాజా హుస్సేన్ అధ్యక్షత 'హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉందాం -ఆరోగ్యం, సమాజ స్థాపనలో విద్యార్థుల పాత్ర' అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి పాజిటివ్ అని తెలిసిన వెంటనే క్రమం తప్పకుండా మందులు వాడాలని, వ్యాయామం, ధ్యానం చేస్తూ మానసిక ప్రశాంతత ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మంచి పౌష్టికాహారం తీసుకుంటే జీవిత కాలం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులపై వేధింపులు ఆపాలి : ఎఐటియుసి

నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణంలో ఆటో కార్మికులపై ఆర్‌టిఎ, పోలీసుల వేధింపులు ఆపాలని ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అనవసర చలానాలు, దౌర్జన్యం, పోలీసుల వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్లు ఎఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ నుండి డిఎస్‌పి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద చుట్టుపక్కల గ్రామాలకు ఆటోలు దశలవారిగా ప్యాసింజర్లతో వెళ్తుంటాయని, ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలను విడిచిపెట్టి ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆటోల సీట్లను చింపడం, వేలాది రూపాయలు చలానా వేయడం తగదన్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆటోలపై దాడులు మానాలని, లేనిపక్షంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. డిఎస్పి మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. డిఎస్పి స్పందిస్తూ ఆటోలపై జరుగుతున్న దాడులు ఆపుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

గోస్పాడు : గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాటం ప్రకాష్ తెలిపారు. మంగళవారం గోస్పాడు శాఖ గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను కొంత సమయం కేటాయించి గ్రంథాలయానికి పంపించాలని, అలవాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గోస్పాడు గ్రంథాలయ అధికారి వజ్రాల భవాని తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న కార్యదర్శి కాటం ప్రకాష్

పశు వైద్య సేవలను ఉపయోగించుకోండి

అవుకు : పాడి పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి పశువులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని పశు వైద్యాధికారిణి డాక్టర్ భారత దేవి తెలిపారు. మంగళవారం మండలంలోని మారేమడుగుల గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశు వైద్యాధికారిణి డాక్టర్ భారత దేవి ఆధ్వర్యంలో పశువులకు చికిత్సలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు తగిన చికిత్సలు చేయించుకుని సంతానోత్పత్తి పెంపొందించేలా పశు వైద్య అధికారుల సూచనలను పాటించాలన్నారు. ప్రభుత్వం పశువులకు ప్రత్యేకంగా సంచార వైద్య వాహనాన్ని కూడా ప్రవేశపెట్టిందని అన్నారు. ఏదైనా పశువులకు అపాయం ఏర్పడితే వెంటనే 1962కు కాల్ చేసి వివరాలను తెలపాలని సూచించారు. అనంతరం నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు రవి ప్రకాష్ రెడ్డి, కంబగిరి స్వామి, రంగస్వామి, మహిళా రైతులు, 1962 సంచార సేవ డాక్టర్ తస్లీమా నజీరున్ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్న పశు వైద్యాధికారిణి

మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

: చైర్మన్ డాక్టర్ ఆసియా

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆసియా

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని మున్సిపాలిటీ చైర్పర్సన్ డాక్టర్ ఆసియా అన్నారు. మంగళవారం నాడు ఆత్మకూరు మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్మన్ డాక్టర్ ఆసియా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో పొందుపరిచిన 10 అంశాలపై సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. అజెండాలోని పలు అంశాలపై కౌన్సిలర్ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఏదైనా కొత్త అంశం అజెండాలో చేర్చినప్పుడు సభ్యులకు ముందుగానే వివరించాలని కౌన్సిలర్ సుల్తాన్ అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో హిందువుల స్మశాన వాటికకు దాతలు కేటాయించిన స్థలాన్ని వెంటనే ఆక్రమించుకుని హద్దులు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బోయ లక్ష్మన్న అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రాజగోపాల్, కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రషీద్, తిరుపతయ్య కౌన్సిలర్లు పాణ్యం పార్వతి, సుగుణమ్మ, బోయ పార్వతి, రంగస్వామి, ప్రకాష్, మారుపోటి విజయ్, హరి ప్రసాద్, కమిషనర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని ఏబీమ్ పాలెం నందికొట్కూరు మున్సిపాలిటీ 1వ సచివాలయం నందు వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న కాటేపోగుప్రవల్లిక అనారోగ్యంతో మంగళవారం మృతి చెందినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్థర్ పార్థివదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఏబీమ్ పాలెం వైసీపీ నాయకులు కాశపోగు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ శ్రీ హాజీ అబ్దుల్ శుకూర్, నందికొట్కూరు పట్టణ వైసీపీ నాయకులు, కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి,నందికొట్కూరు పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, నాయకులు, పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పగిడ్యాల

క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తువులను పంపిణీ చేసినట్లు పగిడ్యాల సర్పంచు పెరుమాళ్ళ శేషన్న మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడారు. వైసిపి యువ నాయకుడు ఎక్కలదేవి చంద్రమౌళి క్రీడాకారులను ప్రోత్సయించేందుకు క్రీడా దుస్తువులు ఇవ్వాడం జరిగిందన్నారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు లిటిల్ ఏంజల్స్ విద్యార్థిని

ప్రజాశక్తి - వెలుగోడు

నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14 చెస్ గేమ్ విభాగంలో లిటిల్ ఏంజల్స్ పాఠశాల విద్యార్థిని వెంకట దీక్ష శ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక అయ్యింది. మంగళవారం లిటిల్ ఏంజల్స్ పాఠశాల కరస్పాడెంట్ యంయఫ్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ 6వ తరగతి విద్యార్థిని వెంకట దీక్షశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం హర్షణీయం అని తెలిపారు. అదేవిధంగా మరో విద్యార్థి రేవంత్ 6వ తరగతి విద్యార్థి 9వ స్థానం సాధించాడని పేర్కొన్నారు.

రైతులకు పగటి సమయంలోనే కరెంట్ ఇవ్వాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 9 గంటలు కొనసాగించాలి
- ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, తదితరులు

ప్రజాశక్తి - ఆత్మకూర్

రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని రాత్రి 12 గంటలకు ఇస్తున్నటువంటి కరెంటును రద్దు చేసి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 9 గంటల కరెంటును ఉదయం 6 నుంచి సాయంకాలం మూడు గంటల వరకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, జిల్లా నాయకులు ఎన్.వీరన్న, ది ఆత్మకూరు రైతు కౌలు రైతు సంక్షేమ సేవా సంఘం నాయకులు టి.అస్రాఫ్ అలీలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఏడి, ఏఈ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనేక సంవత్సరాలుగా రైతులు, రైతు సంఘాలు పోరాటం చేసిన ఫలితంగా వ్యవసాయ సర్వీసులకు పగటిపూట తొమ్మిది గంటలు నాణ్యమైన కరెంటు సాధించుకోవడం జరిగిందని, ఈ మధ్యకాలంలో నంద్యాల జిల్లాలో ఆత్మకూరు, పాములపాడు కొత్తపల్లె లాంటి కొన్ని మండలాలలో 9 గంటలు ఇచ్చే కరెంటు ఏడు గంటలకు తగ్గిస్తూ ఆ ఇచ్చే కరెంటు కూడా పగటిపూట కాకుండా రాత్రి వేళల్లో ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు తమ పొలాలకు నీళ్ల పారించుకోవడం కోసం రాత్రులు బావుల దగ్గరికి పోవడం వల్ల ఒకవైపు కరెంటుతో ప్రమాదాలు, మరొకవైపు విషసర్పాల వల్ల ప్రమాదాలు జరిగి అనేకమంది రైతులు చనిపోయిన సంఘటనలు జరిగాయన్నారు. వీటిని పొలాలకు పారించుటకు రైతులు పగలంతా తమ పొలాల్లో కష్టపడి పని చేసినటువంటి రైతులు మళ్లీ రాత్రిపూట బావుల దగ్గరికి వెళ్లి నీళ్లు పెట్టడం అనేది చాలా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి ఎదుర్కోవాల్సి ఉంటుంద నీ ఎలక్ట్రికల్ అధికారులకు వివరించారు. స్పందించిన ఏడి భగవాన్ దాస్, ఏఈ రమేష్ రైతుల డిమాండ్ అంగీకరిస్తూ ఉదయం 6 గంటల నుంచి మూడు గంటల వరకు, ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు గతంలో లాగా కరెంటును కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎన్. స్వాములు, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ది ఆత్మకూరు రైతు కౌలు రైతు సంక్షేమ సేవా సంఘం నాయకులు శ్రీనివాసులు, మాబు, అజ్మతుల్లా, ఉషన్ ముర్తుజా, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 9వ సచివాలయం పరిధిలోని 16వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి, విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ మూడున్నర సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, ఏఈ సురేంద్ర, శానిటరీ అధికారి బాలస్వామి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ఉయ్యాలవాడ :** అర్హతలు ఉన్న వారికే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నర్సిపల్లి, సుద్దమల్ల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచులు పల్లె గురు ప్రసాద్ రెడ్డి, పల్లె మద్దిలేటి రెడ్డి, వైసిపి మండల నాయకులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, పోచ వెంకట్ రెడ్డి, పల్లె మహేశ్వర్ రెడ్డి, ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, దేశం సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా :** జూపాడుబంగ్లా గ్రామంలో నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎపి రాజధాని అంశంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పులోని కొన్ని అంశాలపై సుప్రీంకం కోర్టు స్టే విధిస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ముస్లింలు షాదీఖానా స్థలం ఇప్పించి, నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలయ్య, ఎంపిటీసీలు వెంకటమ్మ, కృపాకర్ వైసిపి నాయకులు జంగాల పెద్దన్న, మాధవరం దేవసహాయం, పల్లె శివానందరెడ్డి, ఉస్మాన్ బాష, కృష్ణారెడ్డి, తూడిచర్ల సర్పంచ్ బాల మద్దిలేటి, అధికారులు పాల్గొన్నారు.

పశువులకు సబ్సిడితో దాణ

ప్రజాశక్తి - పగిడ్యాల

సంపూర్ణ సమీకృత దాణ సబ్సిడితో ఇవ్వడం జరుగుతుందని ప్రాతకొట పశువైద్యాధికారి డాక్టర్ సుమన్ తెలిపారు. మంగళవారం రైతులతో సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడారు. కేజి సంపూర్ణ సమీకృత దాణ రూ 6.5 పైసలకు ప్రభుత్వం రాయతీ ఇస్తుందన్నారు. గడ్డి విత్తనాలు సబ్సిడి కింద అందిస్తమన్నారు. మొక్క జోన్న గడ్డి, జొన్న గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడికి ఇవ్వడం జరుగుతుంనద్నారు. మొక్క జొన్న గడ్డి విత్తనాలు 5 కేజిల రూ 90, జొన్న గడ్డి విత్తనాలు రూ109 సబ్సిడి కింద అందించడం జరుగుతుందన్నారు. ఆవులు,ఎద్దులులో లంపి వ్యాధిపై రైతుల జాగ్రతలు తీసుకోవలన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - బేతంచెర్ల

పరిసరాలను శుభ్రతతో ఆరోగ్యంగా ఉండొచ్చునని డాక్టర్ శివకుమార్ అన్నారు. బేతంచెర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో పి హెచ్ ఎన్ స్వర్ణ మంజరి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం మంగళవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్, సిహెచ్ఓ డికెయెన్ జ్యోతి మాట్లాడుతూ ఐదు నెలల లోపు పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని అన్నారు. ఆరు నెలలు దాటిన తర్వాత మంచి శ్రేష్టమైన ఆహారము అలవాటు చేయాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్య విషయంలో పలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శారదాబాయి, రాజేశ్వరమ్మ, రామాంజనేయులు, నరసింహ, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆడ, మగ పిల్లలకు సమానంగా పెంచాలి

ప్రజాశక్తి - నందికొట్కూరు

కుటుంబంలో ఆడ, మగ పిల్లలను సమానంగా పెంచాలన్నారు. స్కూల్లో ఆడపిల్లలకు అవగాహన కల్పించి, లింగ వివక్షత లేని సమాజాన్ని తయారు చేయాలని సిడిపిఒ కోటేశ్వరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ప్రణీష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు సిడిపిఒ కోటేశ్వరమ్మ అధ్యక్షతన లింగ వివక్షతకు ముగింపు అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆశీర్వాదమ్మ, రవణమ్మ, ఐసిపిఎస్ సిబ్బంది. బి పద్మ, జి శ్వేత, కీర్తి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాల తనిఖీ

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని వాసవి జూనియర్ కళాశాలను ఉమ్మడి జిల్లాల ఆర్ఐఓ గురవయ్యశెట్టి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అమ్మఒడి అందుతు ఒదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 22 ప్రభుత్వ కళాశాలలు, కర్నూలు జిల్లాలో 23 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో 257 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయన్నారు. అర్హులైన విద్యార్థులందరికీ ప్రభుత్వం అమ్మఒడి అందిస్తుందని వివరించారు. కరెస్పాండెంట్ ఆర్ఎస్ రమణ, ప్రిన్సిపల్ శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు నడుమ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని పెద్దవంగలి గ్రామంలో వెలసిన ప్రముఖ దస్తగిరిస్వామి దర్గా హుండీ లెక్కింపును కమిటీ సభ్యులు పోలీసు బందోబస్తు నడుమ లెక్కించారు. గ్రామంలోని దర్గా ఆవరణలో ఆళ్లగడ్డ గ్రామీణ సీఐ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో కమిటీ సభ్యులు హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు.

సర్వీసులను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజా సమస్యల సర్వీసులను వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో జెసి టి.నిశాంతితో కలిసి సచివాలయ సర్వీసులు, ఇళ్ల నిర్మాణాలు, నాడు నేడు నిర్మాణ పనులు, ప్రాధాన్యత భవనాలు, రక్షిత మంచినీటి పథకాలు తదితర ప్రగతి అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఒడి, వాహన మిత్ర, జగనన్న విద్యా దీవెన, వైఎస్సార్ చేయూత తదితర పథకాల టెస్టివెరిఫికేషన్ పెండింగ్ ఉందని త్వరితగతిన పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ ఈ రామ్మోహన్, హౌసింగ్ పీడీ శేషఫణి, డిఈఓ అనురాధ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, అన్ని మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకంపై అధికారులు ఉద్యోగులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ ఆడిటోరియంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంపై జిల్లా రెవెన్యూ అధికారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కు భూ రక్ష పథకంపై ప్రతి ఒక్క అధికారి ఉద్యోగి పూర్తి అవగాహన కలిగి ఉండటం కోసమే ఈ శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. హాజరైన ప్రతి అధికారి, ఉద్యోగి శిక్షణ, అవగాహన పొంది జరగబోయిన గ్రామ కంఠం సర్వే పనులు పూర్తిగా నిర్దేశించిన పద్ధతిలో చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామాలకు వెళ్ళేటప్పుడు పూర్తిస్థాయిలో అవగాహనతో వెళ్లాలని ఆమె అధికారులకు సూచించారు.

సిఐటియు ఆత్మకూర్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండల సీఐటీయూ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిఐటియు మండల అధ్యక్షులుగా శ్రీను, కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారి రమాదేవి, కమిటీ సభ్యులు రమణ, వెంకటేశ్వర్లు, కుమారి, రాధా, బిచ్చమ్మ, శంషాద్ బి, కో ఆప్షన్ సభ్యులుగా కమిటిని ఎన్నకోవడం జరిగిందన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు శ్రీను, మండల కార్యదర్శి భాస్కర్‌లు మాట్లాడుతూ కార్మికవాడల్లో యూనియన్ ఏర్పాటు చేయాలన్నారు. ఫంక్షన్లకు వంటలు వండే కార్మికులను, ఇంటి పని వారాలను సంఘంలోకి తీసుకొని రావడానికి కృషి చేయాలని, ఆటో, భవనం కార్మికులపై కేంద్రీకరించి పని చేయాలన్నారు. కొత్తగా వస్తున్న రంగాలలో నాయకత్వాన్ని అభివృద్ధి చేసేందుకు స్టడీ సర్కిల్స్, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఈ మహాసభలో రానున్న కాలంలో వీటి అమలుకు కృషి చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఫైర్‌మాన్ ఎంపిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆళ్లగడ్డ అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్ మాన్‌గా పనిచేస్తున్న లోకేశ్వర్ రెడ్డి ఎంపిక అయ్యాడు. నంద్యాలలోని ఇండోర్ స్టేడియంలో అగ్నిమాపకదళ సిబ్బందికి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. ఇందులో ఆళ్లగడ్డ అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్ మాన్‌గా పనిచేస్తున్న లోకేశ్వర్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచి విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు తమ శాఖ నుండి ఎంపికైనట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వీరారెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

మంత్రి బొత్స వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి : యుటిఎఫ్

ప్యాపిలి : బొత్స సత్యనారాయణ ఉద్యోగుల సమావేశం లో ఉద్యోగులు పాలకుల కాళ్లు పట్టుకుని పనులు చేయించుకోవాలలన వ్యాఖ్యాలను ఉపసంహరించు కోవాలని, అలాంటి మాటాలు అనడం మంత్రి అహంకారానికి నిదర్శనమని యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షుడు లక్ష్మి నాయక్ పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ చరిత్రలో ఎప్పుడు ఎవ్వరూ కాళ్లు పట్టుకుని తమ హక్కులు సాధించుకున్నది లేదని, కేవలం పోరాటాల, ఉద్యమాల ద్వారానే తమ హక్కులను సాధించుకు న్న చరిత్ర యుటిఎఫ్‌ది అన్నారు. ఇప్పటికే పిఆర్‌సిలో మోసం, సిపిఎస్ రద్దు చేస్తామని మోసం, సకాలంలో డిఎలు చెల్లిస్తామని మోసం చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకొన్న పిఎఫ్, ఏపిజిఎల్ఐ, ఈఎల్ఎస్ మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు సైతం చెల్లించకుండా అత్యంత దారుణం గా ప్రభుత్వం వ్యవహరిస్తున్న భరిస్తున్నామని, ఇటువంటి సందర్భంలో బొత్స ఇలా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన అన్నారు. తన మాటలను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. సీనియర్ నాయకులు నెల్లూరప్ప, రమేష్ నాయుడు, శంకర్ పాల్గొన్నారు.

కొత్త కాలనీలకు విద్యుత్ సౌకర్యం

ప్రజాశక్తి-డోన్

మాట్లాడుతున్న చైర్మన్ సప్తశైల రాజేష్

కొత్తగా ఏర్పడిన కాలనీలకు విద్యుత్ సౌకర్యం కోసం స్తంబాలు ఏర్పాటు చేయాలని డోన్ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందని చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. చైర్మన్ అధ్యక్షతన మంగళవారం డోన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కొత్త ఏర్పడిన కాలనీలకు విద్యుత్ సౌకర్యం , పట్టణంలో రోడ్ల ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని తీర్మానించారు. వీటితో పాటు డోన్ అభివృద్ధిని , పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మొత్తం 12 అంశాలపై చర్చించి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రధానంగా కూరగాయల మార్కెట్ మొదటి అంతస్తు నిర్మాణానికి రూ, 6.5 కోట్లు అప్పుతీసుకోవాలని తీర్మనించింది. పట్టణంలో పందుల బెడద నివారణకు చేసిన అనేక సూచనలు , సలహాలు చర్యలు ఫలించనందున ప్రత్యేక నిపుణుల సహకారంలో పందులను ఊరిబయటకు తరలించేందుకు చర్య తీసుకోవాలని తీర్మానించారు. మున్సిల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , వైస్ ఛైర్మన్లు కొట్రికె హరికిషన్, ఎస్ఎండి. జాకీర్‌హుస్సేన్ , కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్.రఫి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నాడు - నేడు నిధులతో పాఠశాల అభివృద్ధి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

పాఠశాల అధనపు గదుల నిర్మాణం జరుగుతున్న దృశ్యం

నాడు - నేడు నిధులతో గ్రామీణ పాఠశాలల ను అభివృద్ధి చేసుకుని సుందరంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఏర్పడిందని పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పరమటూరు ప్రాథమికోన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న గని వెంకటేశ్వర్లు నాడు నేడు పనుల ద్వారా మా పాఠశాలకు దాదాపు రూ.35 లక్షలు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ నిధులను ఎలాంటి కాంట్రాక్టర్ లేకుండా స్కూల్ హెచ్ఎం రాజగోపాల్ గని వెంకటేశ్వర్లు అభివృద్ధి పనుల్లో చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ. 19.98 లక్షలు, టాయిలెట్స్ ఫ్లోరింగ్ బ్లాక్ బోర్డ్స్ పెయింటింగ్, ఎలక్ట్రిసిటీ, స్కూల్ ఫర్నిచర్, తదితర పనులకు రూ.16.26 లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారము పాఠశాల కాంపౌండ్ వాల్, తదితర నిర్మాణాలు చేపట్టడం హెచ్ఎం రాజగోపాల్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులందరూ సహకరించాలని వారు కోరారు.

రూ.13 కోట్లతో నగర పంచాయతీ అభివృద్ధి

నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి,

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల నగర పంచాయతీని రూ.13 కోట్లతో అభివృద్ధి చేశామని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు అన్నారు. బేతంచెర్ల నగర పంచాయతీలో మంగళవారం నాడు నగర పంచాయతీ కౌన్సిలర్ సమావేశం కమిషనర్ రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ బేతంచెర్ల నగర పంచాయతీని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో నగర పంచాయతీలోని 20 వార్డులను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు ఇబ్రహీం నిరంజన్, సాయి, మధు, కోట్ల మధు, నాగ వెంకటేశ్వర్లు, రాంగోపాల్, హుస్సేనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలోనే సీమ అభివృద్ధి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

నాడు టిడిపి పాలనలోనే రాయలసీమ అభివృద్ధి చెందిందని, ప్రస్తుత వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి జిల్లాలోని రేణిగుంటలోని వై కన్వెన్షన్‌లో రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కోసం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఉమ్మడి కర్నూల్ జిల్లా అభివృద్ధి సాధించిందని, ఓర్వకల్‌లో ఎయిర్పోర్ట్, కొలిమిగుండ్ల మండలంలో రాంకో సిమెంట్ పరిశ్రమను తెచ్చిన ఘనత టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. శ్రీశైలం, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్ ద్వారా కడప, పులివెందులకు నీళ్ల ఇచ్చిన ఘనత కూడా చంద్రబాబు నాయుడుదేనని తెలిపారు. రాయలసీమలో వైసిపి నాయకులు అభివృద్ధిని పక్కనపెట్టి కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. సమావేశంలో రాయలసీమ జిల్లాల టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న నగదు, సెల్ ఫోన్ అప్పగింత

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో విజిలెన్స్ సిబ్బంది మంగళవారం ఉదయం లక్ష్మీ అనే ప్రయాణికురాలు పోగొట్టుకున్న నగదు, సెల్ ఫోన్ మొత్తం రూ.50 వేల విలువైన నగదు రెండు సెల్ఫోన్లను రికవరీ చేసి ఆమెకు అందజేశారు. విజయవాడ..ఆళ్లగడ్డ బస్సులో నరసరావుపేటలో రాత్రి బస్సు ఎక్కిన లక్ష్మీ దంపతులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం వెళ్లేందుకు ఆళ్లగడ్డకు వచ్చారు. ఆళ్లగడ్డ నుండి అహోబిలం వెళ్లేందుకు తిరిగి బస్టాండ్‌కు చేరుకున్న దంపతులకు తమ వస్తువులు లేకపోవడం గమనించి వెంటనే ఆర్టీసీ డిపో విజిలెన్స్ కానిస్టేబుల్ ఉపేంద్ర దృష్టికి వస్తువులు మాయమైన విషయాన్ని తెలపడంతో వెంటనే స్పందించిన డిపో విజిలెన్స్ కానిస్టేబుల్ ఉపేంద్ర సదరు విజయవాడ బస్సులో తనిఖీ నిర్వహించి అందులో ప్రయాణికుల పర్సు,రెండు సెల్ ఫోన్లు అక్కడే ఉండటంతో వాటిని తీసుకుని తిరిగి ప్రయాణికులను పిలిపించి వారి వస్తువులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ దంపతులు ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మూడేళ్ల చిన్నారి చేతిపై వెళ్ళిన స్కూల్ బస్సు

ప్రజాశక్తి - మహానంది

మూడేళ్ల చిన్నారి చేతిపై స్కూల్ బస్సు వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన ఘటన బొల్లవరం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. నంద్యాలకు చెందిన రవీంద్ర స్కూల్ బస్సు మంగళవారం విద్యార్థులను స్కూల్‌కు తీసుకొని వెళ్లడానికి గ్రామానికి వచ్చింది. గ్రామానికి చెందిన తిరుమల కృష్ణ కూతురు గగన శ్రీ (3) బస్సును ఎక్కేక్రమంలో బస్సు కదలడంతో చిన్నారి కింద పడింది. దీంతో బస్సు టైర్ చిన్నారి చెయ్యి మీద పోవడంతో చిన్నారి తీవ్రంగా గాయపడింది. వెంటనే చిన్నారి కుటుంబ సభ్యులు ఆ చిన్నారిని నంద్యాల ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళడం జరిగింది. ప్రథమ చికిత్స అనంతరం ఆ చిన్నారిని కర్నూలు ప్రయివేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకొని వెళ్లడం జరిగింది. మహానంది పోలీసులు కేసు నమోదు చేసి ఈ విషయం గురించి దర్యాప్తు చర్యలు చేపట్టారు. బస్సు డ్రైవర్ పరార్‌లో ఉన్నట్లు సమాచారం.

మెట్టు పల్లెలో తోటబడి

ప్రజాశక్తి - ప్యాపిలి

మెట్టు పల్లెలో తోటబడి కార్యక్రమంలో తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంటను సాధించే విధానం గురించి వివరించడం జరిగిందని హెచ్ఓ కళ్యాణి పేర్కొన్నారు. మంగళవారం మెట్టుపల్లి గ్రామం నందు సర్పంచ్ ముడియాల మహేంద్రమ్మ అధ్యక్షతన తోటబడి కార్యక్రమం మహేష్ అనే రైతు తోటలో నిర్వహించారు. ఉద్యాన అధికారి కళ్యాణి మాట్లాడుతూ సిగటొక తెగుళ్ల లక్షణాలు, వాతావరణ పరిస్థితులు, సమగ్ర సస్యరక్షణ, నివారణ చర్యలపైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎం.ఎన్ భూషణ్ రెడ్డి, వై. రంగారెడ్డి, ఎం మహేశ్వర్ రెడ్డి, ఎం శివారెడ్డి, ఎం. విష్ణువర్ధన్ రెడ్డి, టీ. సుంకన్న, సి. చంద్రుడు, మెట్టుపల్లి రైతు భరోసా కేంద్ర సిబ్బంది హుస్సేన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్‌టిసిలో క్రెడిట్, డెబిట్ కార్డులతో ప్రయాణం

నంద్యాల డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ టి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-డోన్

ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణంలో చేసే వారు క్రెడిట్ , డెబిట్ కార్డులతో కూడా టికెట్ పొందవచ్చని నంద్యాల ఆర్‌టిసి డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ టి.శ్రీనివాసులు తెలిపారు. ఆయన మంగళవారం డోన్ డిపోను సందర్శించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రొటీన్ తనిఖీలో భాగంగా డోన్‌కు వచ్చినట్లు తెలిపారు. డిపోలోని అన్ని విభాగాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. అన్ని బస్సుల్లో టిమ్ మిషన్లలో యుటిఎస్ పద్ధతిలో క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా టికెట్లు పొందవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఆర్‌టిసిలో దానిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్ సిస్టమ్‌లో కూడా ప్రయాణికుల సౌకర్యార్థం అనేక మార్పులు తెస్తున్నట్లు తెలిపారు. ఒక బస్సు డోన్‌నుంచి కర్నూలుకు బయలుదేరితే ఎన్నిసీట్లలో ప్రయాణికులు ఉన్నారు. ఎన్ని ఖాళీ ఉన్నాయనేది టిమ్‌మిషన్ నుంచి కంప్యూటర్‌కు కనెక్టివిటీ ఉంటుందని , అదేవిధంగా జీపిఎస్ ద్వారా ఎక్కడ వస్తుందనేది కాకుండా మరిన్ని వివరాలు తెలుసుకునే అవకాశం వచ్చిందన్నారు. రిజర్వేషన్ సౌకర్యం కూడా మరింత సులభతరమవుతుందన్నారు. రాత్రి ప్రయాణం చేసే వారు సురక్షితంగా ఇళ్లకు చేరుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి కార్గో ద్వారా 10 కిలోమీటర్ల పరిధిలో డోర్ డెలివరీ సిస్టమ్‌కూడా ఉందని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగా సంస్థ 60 బస్సులకు అనుమతి ఇచ్చిందని జిల్లా పరిధిలో ఇప్పటివరకు 40 బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. మరో 20 బస్సులు త్వరలో వస్తాయన్నారు. విద్యార్థులను చేరవేయడంలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే ముందుందని, జిల్లాలోని ఏడు డిపోల పరిధిలో 52 బస్సులు విద్యార్థులకోసం నడుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో డోన్ డిపోమేనేజర్ ఎం.శశిభూషన్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

వాహన దారులు జరభద్రం

ప్రజాశక్తి - పాములపాడు

కూలిపోయిన రక్షణ గోడ

మండలంలోని కంబాలపల్లి నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే ఎస్ఆర్ఎంసి కాల్వపైన ఉన్న కల్వర్టు ప్రమాదంగా ఉంది. కంబాలపల్లి నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే ఎస్ఆర్ఎంసి కాల్వపైన ఉన్న కల్వర్టు దాటాల్సిందే. ఇస్కాల గ్రామ ప్రజలే కాదు కొత్తపల్లి మండలానికి, ఈ రహదారి కొండ కొంతమంది వెళుతుంటారు. అంతేకాక ఇస్కాల, దుద్యాల మీదుగా ఆత్మకూరుకి వెళ్లే వాహనదారులు, అంతేకాక భవనాసి నదిపై ఒడ్డున ఉన్న నందీశ్వర ఆలయానికి జిల్లా నలుమూలల నుండి తమ మొక్కలను తీసుకునేందుకు భక్తులు వస్తుంటారు. ఎస్సార్ ఎం సి కల్వర్టుకు ఒకవైపు రక్షణ గోడ లేకపోవడంతో వాహనదారులు ఏమాత్రం ఆదమరిస్తే 100 అడుగులు లోతు ఉన్న ఎస్ఆర్ఎంసి కాలువలో పడే ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత ఇరిగేషన్ అధికారులు కల్వర్టుకు రక్షణ గోడను నిర్మించి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు వాహనదారులు, గ్రామస్తులు, ప్రయాణీకులు కోరుతున్నారు.

రక్తదాన దాతలకు జ్యూస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని స్థానిక జై కిసాన్ పార్కులో మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన్నట్లు ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని ఆయన తెలిపారు. సిఐటియు మండల రూరల్ అధ్యక్షులు ఆంజనేయులు, ఫ్రూట్ వర్కర్స్ యూనియన్ కార్మికులు శ్రీనివాసులు, సలాం, పై జులా, అబ్దుల్లా, హబీబుల్లా రక్తదానం చేశారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వ్యాకాస జిల్లా నాయకులు పీపకీర్ సాహెబ్, రైతు సంఘం నాయకులు పి వెంకటేశ్వర్లు, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ ఉస్మాన్ బాష, ఫ్రూట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి డి తిక్కయ్య, వ్యాకాస మండల ఉపాధ్యక్షులు వేణుగోపాల్, మహిళా సంఘం నాయకురాలు ఎస్‌బిబి, సిఐటియు మండల అధ్యక్షులు ఆర్ జయ, వారికి పండ్లు జ్యూస్ పంపిణీ చేశారు.

మహారాజ శ్రీ నంద్యాల జిల్లా ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 12/2021

గద్ద బుద్దుడు .... వాది
..
శ్రీమతి ధూళ్ళ పద్మ ...ప్రతివాది

ప్రతివాది
శ్రీమతి ధూళ్ళ పద్మ
భర్త : లేట్ ధూళ్ళ వేణు గోపాల్
వయస్సు 45 సం॥లు
ఆర్//. రామాలయము గుడి దగ్గర,
కరివేన గ్రామము, ఆత్మకూరు మండలం,
నంద్యాల జిల్లా.

ప్రతివాదికి దావా సమన్లు

వాది, ప్రతివాది అయిన మీపై పై దావా వేసి ఉన్నారు. పై కేసు మీ హాజరు కొరకు 14/12/2022 వ తేదీన వాయిదా ఉన్నది. కావున ఆ వాయిదా దినమున 10:30 గంటలకు పై కోర్టులో నీవు ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీవు పై దావాకు సంబంధించి నీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తలుపుకొనవచ్చును. లేని యెడల పై కేసు విషయమున మీ పరోక్షమున పై కోర్టు వారి తీర్మానించెదరు.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 14/12/2022

అడ్రస్సు
జి. సుధాకర్ రెడ్డి,
బి.కాం., బి.ఎల్., న్యాయవాది
ఆత్మకూరు నంద్యాల జిల్లా
ఫోన్ నెంబరు : 9849250393
8125250393